I

## THE ANDHRA LEGISLATIVE ASSEMBLY

**Saturday, the 27th February, 1954.**

The House met in the Assembly Hall, Kurnool, at half past three of the Clock (in the afternoon), the Speaker (The Hon. Sri N. Venkatramaiya) in the Chair.

### I. QUESTIONS AND ANSWERS.

#### Starred Questions.

Starred Questions postponed from the List for 26—2—1954.

*Executive Officers of Local Boards in Nellore District.*

* 186 Q. Sri S. Vemayya :—Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(a) the number of Executive Officers of Local Boards now working in Nellore;

(b) the number of Harijans out of them; and

(c) the number of trained persons who are in the waiting list for jobs ?

The Hon. Sri P. Thimma Reddi :—

(a) Ten, including one on leave.

(b) Two.

(c) Three.

నెల్లూరుజిల్లాలో Executive Officers 10 మందివున్నారు. వారిలో హరిజనులు ఇద్దరు waiting list లో ముగ్గురు వున్నారు.

Sri S. Vemayya :—Waiting list లో వున్నవారు రెండుమూడు సంవత్సరాలబట్టి అట్లాగేవున్నారు కదా postings లేకపోవడానికి కారణంఏమి ?

The Hon. Sri P. Thimma Reddi:—ఉన్నవారిలో Dismiss కాని retire కాని అయితేను క్రొత్తగా పంచాయితీలు ఏర్పడితేను అవకాశములు కలుగుతాయి.

[27th February 1954

*Eviction of Sivayajamadars.*

* 188. Q. Sri S. Vemayya: Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) Whether it is a fact that the persons (sivayajamadars) who are in occupation of tank-bed lands since ten years in pursuance of Grow More Food Scheme are being evicted in the current fasli in Nellore district; and

(b) if so, why?

The Hon. Sri K. Koti Reddy :—*Clauses* (*a*) *and* (*b*) : It has been reported that certain tank bed lands in Nellore District were under unauthorised cultivation for some years past although the cultivation was not permitted under the Grow More Food Scheme. As the tanks were subsidiary irrigation sourses, and as the cultivation was detrimental to the ayacut under the tanks, the encroachments were treated as objectionable every year and penalties were levied. In cases where the encroachments were within the F. T. L. of the tank bed and were accordingly highly objectionable, steps were taken to evict the encroachers.

In this connection the member is referred to the answers furnished to the Legislative Assembly Question Nos. 261, 262, 264 and 265 given notice of by Sri K. Krishna Rao, M. L. A., in respect of the encroachments in the tank bed lands of certain villages of Nellore district.

Sri S. Vemayya :—ఆయకట్టుదారులకు objectionable కాని సందర్భంలోకూడా అనేక గ్రామాల్లో penalties వేస్తున్నట్లు కని పిస్తోంది. వాటిని cancel చేయడానికి ఉత్తరువులు పంపిస్తారా?

The Hon. Sri K. Koti Reddi :- ఆయకట్టు దారులకు ఇబ్బంది లేకుండావుండే సందర్భంలో assessment వేస్తారు penalties వేయరు. Objectionble గా వున్నప్పుడే penalties వేస్తారు. penalties ఎక్కువైన సందర్భంలో general instructions ఇస్తారు.

Sri T. N. Venkatasubba Reddi :- ఇది చాలాముఖ్యమైన సమస్యయని నిన్న చెప్పియున్నారు. దీనిమీద ఒక half-hour debate ఇవ్వాలిఅని కోరుతున్నాను.

27th February 1954]

Mr. Speaker :— We will have it on Monday and not today.

*Amount Spent an Shifting of Capital.*

*189 Q.—Sri P. Gopalakrishna Reddi :—Will the Hon. the Chief Minister be pleased to state—

*(a)* the amount spent on administrative side with regard to shifting of Capital from Madras to Kurnool;

*(b)* the amount spent on roads construction and tents fixing;

*(c)* the amount spent on Raj Bhavan repairs and improvements;

*(d)* number of cars purchased for the Governor and the cost of each car; and

*(e)* number of cars purchased for Ministers and the cost of each car?

The Hon. Sri T. Prakasam :—(a), (b) and (c). Information is being collected and will be placed on the table of the House in due course.

(d) Three cars have been purchased for the Governor. The details are

| | |
|---|---|
| (1) Hudson Peace maker | Rs. 19,420-0-0 |
| (2) New Ford V 8 Customs Sedan car | Rs. 18,093-3-0 |
| (3) Plymouth Concord Commercial utility van | Rs. 21,132-4-6 |

Besides these, one bus has been purchased for Rs.20,648-3-0

(e) The following are the particulars—

| | | |
|---|---|---|
| Chief Minister<br>Minister for Education & Industries<br>Minister for Local Administration | One Plymouth car each (3 cars) | at 18,930/- each |
| Deputy Chief Minister<br>Minister for Revenue | Desoto cars one each (2 cars) | at 18,865/-each |
| Minister for Finance and Law | Standard Vanguard ... | 12,267-0-0 |
| Minister for Agriculture [since resigned] | Ford Custom Sedan | 18,002-0-0 |

[27th February 1954

The Minister for planning and Public Health is using the Chevrolet car given by the Composite State of Madras.

Sri M. Bapayya Choudary:—ఇప్పుడు చెప్పిన కారులన్నీ గవర్నమెంటువారే కొన్నారా? లేక contract ఇచ్చారా?

The Hon. Sri T. Prakasam :—ఆసందర్భంగా నోటీసు లేకుండా అడిగితే ఎట్లా జవాబు చెబుతారు? ఎవరిచేత కొన్నా గవర్నమెంటు కొన్నట్లే. ఎవరు కొన్నారంటే అర్థంవున్నది, కాని ఎట్లా కొన్నారంటే అర్థంలేదు. స్వయంగా గవర్నమెంటు కొనదుకదా? ఎవరిచేతనో కొనిపిస్తారు.

Sri M. Bapayya Choudary :—గవర్నమెంటు కొన్నట్లే అనేది నేనూ ఒప్పుకుంటాను. నేను అడిగింది, direct గా తమ secretary ని పంపించి బేరం చేయించారా? మధ్య దళారిచేత కొనిపించారా? అని అడుగుతున్నాను.

The Hon. Sri T. Prakasam :—దళారిస్థితికి రాలేదు కాని మొదటిభాగానికి information కనుక్కొని చెబుతాను.

Sri C. V. K. Rao :—ఇళ్ళు మరమ్మతులు గురించి Auditor కొన్ని ఖర్చులకు అభ్యంతరం చెప్పారని పత్రికల్లో పడింది. అది ఎంత మట్టుకు నిజం?

Mr. Speaker :—It is not relevant.

Sri C. V. K. Rao :—Regarding the question of capital—

Mr. Speaker :— That matter is being collected according to the answer.

Sri Vavilala Gopalakrishnaiah : —అసలు లెక్కచూడ్డానికి పూర్వమే ఆడిటరు ఎక్కువఖర్చు అయినది అని ఏమైనా అభ్యంతరం చెప్పారా?

The Hon. Sri T. Viswanatham :—Auditor దగ్గరనుంచి ఏ objection రాలేదు. పత్రికల్లో అటువంటిది ఏమైనాపడితే అది మాకు తెలిసిన వ్యవహారంకాదు.

Sri K. Malakondayya :—గవర్నరుగారికి ఇచ్చిన మూడుకార్లు గవర్నరు పద్దుకింద ఖర్చైనట్లేనా? మరి ఏ ఇతర పద్దులక్రిందకు వస్తా

27th February 1954]

The Hon. Sri T. Viswanatham :—గవర్నరుగారి ఖర్చుఅయినది వారి accounts లోనికి పోతుంది, మంత్రిగారికి ఖర్చుఅయినది వారి accounts లోనికి పోతుంది.

Sri V. Rama Rao :—Composite State నుంచి ఒక కారు వచ్చిందన్నారు. ఎక్కువకార్లు ఎందుకు రాలేదు? ఆస్తి అప్పుల పంపకం జరిగిందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇంకా రెండు పంపించారు. పనికిరాని కార్లు మనకు వచ్చాయి.

Sri M. Subba Reddi :—ప్రస్తుతం కార్లు పాత కార్లు. ఇంకా ఎక్కువ కార్లు కొంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇంకా 45 కార్లు కొనాలి.

Sri C. V. K. Rao :—Agricultural Minister గారు విడచిన కారు ఇప్పుడు ఎవరు వుపయోగిస్తున్నారు? ఎవరికే యికముందు యివ్వదలచారు ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—మరొక మంత్రిగారు వచ్చువరకు గవర్నమెంటు ఆ కారును వుపయోగించుకుంటుంది.

Sri R. Siddanna Gowd :—గవర్నరుగారి హోదాకు ఎన్ని కార్లు వుండాలి?

The Hon. Sri N. Sanjeeva Reddi :—రెండు, మూడువరకూ యివ్వవచ్చును. మన రాష్ట్రంలోనే గవర్నరుగార్కి తక్కువకార్లు వున్నాయి.

### *Nandikonda Project.*

* 190 Q.—Sri G. Yellamanda Reddi :— Will the Hon. the Deputy Chief Minister be pleased to state—

(*a*) whether the detailed investigation of Right (Southern) Channel of Nandikonda Project has been completed;

(*b*) if so, what the particulars are; and

(*c*) whether the Government will place a copy of the same on the table of the House ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—
(a) The answer is in the affirmative.

(a)

(b) and (c) A statement is placed on the table of the House,

Sri G. Yellamanda Reddi :—అధ్యక్షా! మంత్రిగారిచ్చిన కుడికాలువ కొలతల క్రింద ఆయకట్టు, ఖోస్లా సూచించిన ఆయకట్టు కంటే ఎంతో తక్కువ. కారణమేమిటి? డాము ఎత్తు 610 అ. వరకు వున్నా తమ కాక్షేపణ లేదని హైదరాబాద్ ఛీఫ్ యింజనీరు ఆంధ్ర రాష్ట్రరైతుసంఘ రాయభార వర్గానికి సమాధానము చెప్పిన సంగతి పత్రికలలో వచ్చిన విషయము మంత్రిగారు గమనించారా? దీనిపై మంత్రిగారు ఒక ప్రకటన చేస్తారా?

The Hon Sri N. Sanjeeva Reddi :—నిన్న మీరు హైదరాబాదు వెళ్లినపని పూర్తయిందనుకుంటాను. ఈభోగట్టా ఎవరుయిచ్చారో వ్రాసియిస్తే మీ అనుమానాలు తొలగించడానికి వుపయోగకరంగా వుంటుంది.

Sri Vavilala Gopalakrishnaiah :— అయ్యా, ఇక్కడ 16 లక్షల ఎకరాలు 75 కోట్ల రూపాయలు అనివున్నది. ఖర్చు ఎక్కువఅని కేంద్రప్రభుత్వం త్రిప్పివేసే ప్రమాదం వున్నది. పునః పర్యాలిస్తారా?

The Hon. Sri N. Sanjeeva Reddi :—దీన్నిగురించివిచారిస్తాం.

Sri B. Sankarayya :— చాలా రోజులునుంచి కుడికాలువ గురించి ఆందోళన జరుగుతోంది. representations వచ్చినవి. ఏమి చర్య తీసుకున్నారు?

The Hon. Sri N. Sanjeeva Reddi :—కుడి కాలువ గురించి చర్యలు తీసుకుంటున్నాం. పనితలపెట్టినప్పటినుంచి పని ప్రారంభమయ్యేలోపునా చాలామార్పులు అవసరం అవుతవి. ప్రత్యేకప్రశ్నవేస్తే పరిశీలించి భోగట్టా తెప్పిస్తాను.

Sri P. Pundarikakshacharyulu :—ఈప్రశ్న జవాబుకు అనుబంధంగా వుంచిన స్టేటుమెంటులో betterment tax కొంత చెప్పారు. ఏ Act ప్రకారం ఏప్రాతిపదికమీద యీ betterment tax వేశారు?

(a) Vide Appendix I at page 513 infra.

27th February 1954]

The Hon. Sri N. Sanjeeva Reddi :—రాబోయే ప్రాజెక్టుకు తయారుకాబోయే యాక్టు ప్రకారం.

Sri M. R. Appa Rao :—Betterment ఎంతడబ్బు వస్తున్నది ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Estimate చూడందే చెప్పడం కష్టం. వేరే ప్రశ్న వెయ్యండి.

Sri C. Subbarayudu :—ఈ 14లక్షల ఎకరాల commandable area లో ఎంత percentage ఏ జిల్లాలో చేరింది?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Alignment maps చూడందే చెప్పడం కష్టం. గుంటూరు నెల్లూరు జిల్లాలలోనే ఎక్కువ భాగం వుందనుకుంటాను.

Sri C. Subbarayudu :— కొద్దిరోజుల క్రితం ఆంధ్రప్రభలో ఒకవార్త చదివాం. సిద్ధేశ్వరం dam ఎత్తు ఎక్కువ చేసి నందికొండ dam తక్కువ చేయాలని ఆంధ్రప్రభుత్వం ఆలోచిస్తుందని వున్నది. ఇది గమనించారా ? దానిపై తమవైఖరి ఏమిటి ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—నేను పత్రికలో చదువలేదు. ఎవరు statement యిచ్చారో ఏమో ? పత్రికవాళ్లు ఏమేమో వ్రాస్తారు. అదంతా మనకనవసరం.

Sri K. Malakondayya :—అయ్యా, నందికొండ ప్రాజెక్టువల్ల సిద్ధేశ్వరం ప్రాజెక్టుకు చాలా నష్టంఅవుతుందని కొంతమంది మంత్రిగారి సమక్షంలో చెప్పారు. అలాకాదు. నందికొండ ప్రాజెక్టువల్ల సిద్ధేశ్వరానికేమీ నష్టంకాదని ఒక statement ఎందుకు యివ్వకూడదు ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— రోజూ చెప్పలేదా ? దగ్గరున్నంత మాత్రముచేత వారు చెప్పినదాన్ని అంగీకరించాననడం పొరపాటు. వారిఅభిప్రాయం చెప్పకుండా చేయడం democracy లో సాధ్యంకాదు. మీరుగూడా యిక్కడ ఏమైనా చెప్పవచ్చు. నేనువిన్నంత మాత్రంచేత అది నాఅభిప్రాయం కాజాలదు. అదిప్రభుత్వం అభిప్రాయం కాజాలదు.

Sri M. R. Appa Rao:—May I know whether Nandigama, Nuzvid and Tiruvur taluks will come under the project?

The Hon. Sri N. Sanjeeva Reddi :—I think that must come under the Left Channel, as Mr. Appa Rao himself knows. There is some difficulty about that particular area from Hydrabad section. I hope we will be able to get over it by agreement.

Sri M. Bapayya Chowdary:—అయ్యా ఇప్పుడు తయారుచేసి నటువంటి యీ 74 లక్షలలో 15 వేల cusecs అని గవర్నమెంటు లెక్కలు వెల్లడిస్తోంది. ఖోస్లాకమిటీ ప్రకారం "24 thousand cusecs for the irrigation" అనివున్నది. ఈ తేడాకు కారణం ఏమిటి ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— కొలతలు పెరుగుతూ వుంటాయి. ఎస్టిమేట్లు మారుతూవుంటాయి. వేరే యీ సమస్యలగురించి ప్రశ్నిస్తే ఆభోగట్టా తెప్పిస్తాను.

Sri V. Rama Rao :—ఎడమవైపు కాల్వవిషయములో హైదరాబాద్ కు సంబంధించిన విషయమన్నారు. ఆ ప్రభుత్వము కూడ investigate చేసినట్లు కన్పించడంలేదు. అది ఎవరుతీసికొనాలో ఏలా జరుగుతుందో అనుమానస్పదముగా వుంది దీనివిషయమై మంత్రిగారు information యిచ్చెదరా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—ఇది చాల important సమస్య. ప్రతిరోజూ ఇది వస్తూనేవుంటుంది. ఇది Technical subject కాబట్టి నన్ను cross-examination చేస్తే నేనిచ్చే details తప్పు వుండ వచ్చును. మీకు full information కావాలసిన ప్రత్యేకమైన ప్రశ్న వేస్తే information యివ్వగలను.

Sri P.V.R. Gajapathi Raju:—The Government of India have decided to develop Krishna Valley in the first five-Year plan. There are two separate schemes, Siddheswaram and Nandikonda, and the Five Year Plan should be completed within two years. Therefore some definite decision must have been arrived at. May I ask, which of the two projects is being taken up, and which of the two schemes, have the Government of Andhra recommended to be taken up?

The Hon. Sri N. Sanjeeva Reddi :—Evidently, the hon. Member was not here in the House yesterday and the day before. Therefore, 'Reddi ochche, mudalade' (Loud and continued laughter) 'Sastra prakaram', I shall

have to answer it again. But, of course, it is more important here,..."Reddi" being "Raju" (laughter). I will just say, I have answered very elaborately this question yesterday, and I would request the hon. Member to go through the papers.

*Land Revenue foregone due to Godavari floods*

* 191 Q. Sri S. Vemayya :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(a) the land revenue foregone on account of Godavari flood havoc; and

(b) the loss estimated on account of the floods?

The Hon. Sri K. Koti Reddi :—(a) It is estimated that an approximate amount of Rs. 1,09,000/- in East Godavari and about Rs. 15,000 in West Godavari may be foregone by the Government by way of remission in the Godavari flood affected areas. The exact amounts of remission are not yet known.

(b) The attention of the Member is invited to the answer furnished to Legislative Assembly Question No. 24 (Starred) put by Sri T. Lakshminarayana Reddy. M.L.A.,

(a) East Godavari లో దాదాపు రు 109000లు, West Godavari లో దాదాపు రు15000లు గోదావరి floodsలో Govt. remission యిచ్చినది. Final లెక్కలు రాలేదు.

(b) West Godavari లో రు 2141527 లు East Godavari లో రు 33656843.

*Community Project Scheme.*

*192 Q :—Sri Vavilala Gopalakrishnaiah :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state:

(a) whether the Government propose to set up some more Community Project centres in addition to the existing centres in Godavari, Cuddapah and Kurnool districts, and

(b) if so, where they propose to set up?

The Hon. Sri D. Sanjivayya :—

(a) Yes, Sir. (b) This is under consideration.

Sri T. Nagi Reddi :—Questions 192 and 198 ఒకే మాదిరిగా వున్నవి కాబట్టి వీటి రెండింటిని కలిపితీసుకుంటె బాగుంటుంది.

[27th February 1954

* 198 Q.—Sri P. Venkatasubbiah :—Will the Hon. the Minister for Planning and Public Health be pleased to state—

(*a*) whether the Government are going to bring new areas into the Community Project Scheme in the State; and

(*b*) if so, the places in each district that would come into the scheme?

The Hon. Sri D. Sanjivayya :—(a) Yes, Sir.

(b) The matter is under consideration.

Sri Vavilala Gopalakrishnaiah :—ఇంక ఏ ప్రాజెక్టులు రెకమండ్ చేశారు ?

The Hon. Sri D. Sanjivayya :—ఏవి రెకమెండ్ చేయాలో ఆలోచిస్తున్నాము.

Sri K. V. Ramesam :—ప్రస్తుతము రాయలసీమలోను గోదావరి, గుంటూరు క్రిష్ణాల లోను కోట్లకొలది ఖర్చుపెట్టుతున్నారు. నంది కొండ ప్రాజెక్టు కట్టుతున్నారు విశాఖపట్టణములో ఎక్కడా అటువంటి ప్రాజెక్టులు లేవుగనుక community projects పెట్టడానికి ఏమైన ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—అన్ని జిల్లాలను గురించి ఆలోచించి నిర్ణయము.చేసిన తర్వాత తెల్పుతాము.

Sri P. Venkatasubbiah :— నీటిపారుదలగల ప్రాంతాలలో నేనాయీ ప్రాజెక్టులు ఏర్పాటుచేయడము ? వెనుకబడిన ప్రాంతాలలో వేరే ఏ పద్ధతులను అనుసరించి వీటిని పెట్టుతున్నారు.

The Hon. Sri D. Sanjivayya :—ఉద్దేశము అ ధి కా హా ర ఉత్పత్తికొరకు ఏర్పాటుచేశాము. వీలైతే మిగత ప్రాంతాలలో కూడ పెట్టడానికి ఆలోచించుతాము.

Sri G. Sivasankara Reddi :—రాయలసీమలోని తీవ్ర క్షామ ప్రాంతముగు కదిరిలాంటి తాలూకాలలో పెట్టడానికి ఆలోచిస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—మేము ఒక నిర్ణయానికి వచ్చినతర్వాత తెలియజేస్తాము.

27th February 1954]

Sri T. N. Venkatasubba Reddi :—The Hon. Minister just now said that the idea in the Community Project scheme was not to start now Grow More Food. My impression is that the Community Project scheme includes that also, as it means all-round development; but in the first years, we are taking only areas where there are irirgational facilities available, so that the results may be early and spectacular. Will the Hon. Minister clarify the position and state whether there is any objection to start Grow More Food schemes in areas where there are irrigational facilities available?

The Hon. Sri D. Sanjivayya :—The Hon. Member is quite right that Community Projects are intended to give a sort of all-round development to the area. Grow More Food is only one of the objectives.

Sri T. N. Venkatasubba Reddi :—Is there any objection to take up first the scheme of Grow More Food where there are irrigational facilities, in the area selected?

The Hon. Sri D. Sanjivayya :—Absolutely none.

Sri K. Govinda Rao:—వీటిని అధిక ఆహార ఉత్పత్తికోసము ఏర్పాటు చేశామన్నారు. Irrigation కు అనుకూలంగా వున్న విశాఖ పట్టణము కోస్తా, ఏజన్సీ ప్రాంతాలలో యీ ప్రాజెక్టులు పెట్టటానికి preference యివ్వకూడదా ?

(No reply)

Sri T. Lakshminarayana Reddi:—క్రొత్తవి ఏ ఏ జిల్లాలలో పెట్టాలో సలహా లిచ్చారా ?

The Hon. Sri D. Sanjivayya:—అవి చాలా వున్నవి. ప్రత్యేక ప్రశ్న వేసినఎడల table మీద పెట్టుతాము.

Sri M. Bapayya Chowdary :— ఆలోచించి తీసికుంటా మన్నారు. తీసికొనేటట్లైతే community centres కున్న అర్హతలేమిటి? గుండ్లకమ్మను ఒకజిల్లా చేస్తే గుంటూరులోని మెట్టప్రాంతాలు దానికి చేర్చబడుతాయి.

The Hon. Sri D. Sanjivayya:—అసలు ఇప్పుడుజిల్లానే స్థాపించ లేదు. గుండ్లకమ్మ జిల్లా ఏర్పాటైన తర్వాత చూస్తాము.

[27th February 1954

Sri K. Veeranna Padal :—కమ్యూనిటీ ప్రాజెక్టులు నిర్మాణం. ఏజెన్సీ ప్రాంతాలలో కూడ పెట్టడానికి ఆలోచిస్తారా ?

The Hon. Sri D. Sanjivayya :—వీలున్నంత వరకు, అన్ని ప్రాంతాలను గురించి ఆలోచిస్తాము.

Sri H. Ramalinga Reddy:—వాటిని త్వరలో ఎక్కడ పెట్టుతారో చెబుతారా ?

The Hon. Sri D. Sanjivayya :—ఎక్కడను ఆలోచన చేయకుండా పెట్టలేము.

Sri P. Pundarikakshacharyulu :—కమ్యూనిటీ ప్రాజెక్టులు నిర్ణయించే విషయం డిస్ట్రిక్టు కమిటీలకు యిస్తుందా ?

The Hon. Sri D. Sanjivayya :—ఇంకా ఏమీ లేదు.

Sri C. Subbarayudu :—కమ్యూనిటీ ప్రాజెక్టుల ఏరియాకు కేటాయించిన పద్దులు అసలు ఖర్చు పెట్టటము లేదని వింటున్నాను. దీనిని గురించి ఏమైనా చెబుతారా ? అసలు ఖర్చు పెట్టలేదా ?

The Hon. Sri D. Sanjivayya :-ఇది ఇంతకుముందే ప్రభుత్వ దృష్టికి వచ్చింది. వీటిని గురించి, తగు ఏర్పాట్లుచేశాం. ఆవిధంగా, కార్యక్రమం జరుగుతుంది.

Sri B. Lakshminarasa Raju :—కొన్ని ప్రాజెక్టులు, అసంపూర్తిగా విడిచివేయబడినవి. వాటిని త్వరలో పూర్తిచేస్తారా?

The Hon. Sri D. Sanjivayya :—పూర్తికానివి పూర్తిచేయుటానికి ప్రయత్నిస్తాము.

Sri N. Sivarami Reddi :—చిత్తూర్ కమ్యూనిటీ ప్రాజెక్టు open చేయుటానికి అక్కడి అధికారులతో అగ్రిమెంట్ ఏర్పాటుచేసుకున్నారట. అది నిజమేనా !

The Hon. Sri D. Sanjivayya :—నేను ఎన్నడు చెప్పలేదు.

Sri R. Siddanna Gowd :—ఇంతవరకు కాంగ్రెస్ నాయకులనే, ఉద్యోగస్థులుగా నియమిస్తున్నారు. ఇకముందుకూడా కాంగ్రెస్ నాయకులనే, నియమిస్తారా ? లేక జిల్లాకలెక్టర్లను, మొదలైన వారిని [illegible] చేస్తారా !

The Hon. Sri D. Sanjivayya:—ఇప్పుడువున్న రెండు ప్రాజెక్టులలో కాంగ్రెస్ నాయకులు, ఎవరో నాకు తెలియదు, అక్కడ ఉద్యోగులుగా పనిచేయుచున్నారు. ఇకముందు పెట్టబోయే వుద్యోగుల విషయములో ఆలోచించి పెట్టుతాము.

Sri K. V. Ramesam:—I want to now whether the Hon. Minister will take the House into confidence in the selection of community project areas ?

The Hon. Sri D. Sanjivayya:—I do not think it would be possible, Sir.

Sri G. Satyanarayana:—ఇవి ఏ ప్రాంతంల్లో పెట్టడానికి, ఆలోచిస్తున్నారు. అధికాహారోత్పత్తికి, ఎక్కడఅనుకూలంగావుంటుందో అక్కడ పెట్టుతామంటున్నారు. వ్యవసాయాభివృద్ధికి, చేపల వృద్ధికి అనుకూలంగా వుండే, కొల్లేరులో పెట్టడానికి ఏర్పాటు చేస్తారా ?

The Hon. Sri D. Sanjivayya:—అన్నిప్రాంతాలు పరిశీలిస్తాం. ఒక్కొక్క ప్రాంతంలో ప్రత్యేకత వుంటే, ఆవిషయమై ఆలోచిస్తాం.

*Representations from the N. G. Os.*

* 193 Q.—Sri Y. V. Krishna Rao :—Will the Hon. the Minister for Education and Industries be pleased to state—

(a) whether the Government. have received any representations from the Non-Gazetted Officers in Bhadrachalam, Nugur and Chodavaram taluks, that the advance of pay for three months which was granted to them during the Godavari floods should be converted into bonus : and

(b) if so, the action taken thereon ?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—(a) Representations have been received from the teaching staff of the Government High School, Bhadrachalam.

(b) The matter is under examination.

భద్రాచలం, ప్రభుత్వపాఠశాల ఉద్యోగవర్గమునుండి విన్నపం వచ్చింది. కాని వారి నివేదికను ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించింది. కాని ఆ నివేదికకు వ్యతిరేకంగా సమాధానం యిచ్చింది.

[27th February 1954

Sri C. V. K. Rao :—ఎందుకు వ్యతిరేకంగా చెప్పింది?

The Hon. Sri S.B.P. Pattabhi Rama Rao:—ఆర్థికలోటువల్ల.

Sri K. Malakondayya :— ఆర్థికలోటని చెప్పక వ్యతిరేకించటం, మంచిదా?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao :— వాటిఅన్నిటికీ, ఆర్థికలోటే కారణం కాబట్టి, అట్లా చెప్పాము.

Sri Y. V. Krishna Rao:—వరదలవల్ల, ఆస్థులుపోయినవని చెప్పినారుగదా?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—అందువల్లనే మూడుమాసాల జీతాలు యిచ్చి, 24 వాయిదాలలో తీర్చుకోమని చెప్పాము.

Sri M. Bapayya Choudary :— ఈ విధంగా కోరింది, ఎంతమంది?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ఆ జిల్లాలలో చాలామంది కోరారు.

Sri K. Ranga Rao:—ఆర్థికలోటు అనేది మంత్రుల జీతాలలో గూడ వర్తిస్తుందా?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:—ఆహా! తప్పక మెంబర్ల జీతాలతో సహా T. A. లకు గూడ వుంటుంది.

Sri M. Bapayya Chowdary :—ఎంత మొత్తం బోనస్సు అడిగారు, ఎంతమంది అడిగారు?

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:— ఈ అడిగేటం భద్రాచలం నాగూరు చోడవరం, తాలూకావారు చాలామంది అడిగారు. కాని భద్రాచలం ప్రభుత్వ పాఠశాలలనుగురించి మాత్రమే నేను చెప్పాను, నాకు సంబంధించినంతవరకు,

Sri P. Pundarikakshacharyulu :—ఆర్థికలోటని చెప్పారు. దీని కేంద్ర పథకాలు అనుసరించారా?

27th February 1954]

The Hon. Sri S. B. P. Pattabhi Rama Rao:— చాల పథకాలను అనుసరిస్తున్నాము.

* 194 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Minister for Land Revenue be pleased to state :—

(a) whether there is any maximum time that is permissible to intervene

1. between the date of application, and date of disposal of Takkavi Loan applications as are not refused sanction.
2. between the date of application, and date of refusal of Takkavi Loan applications as are refused ;
3. between the date of application and date of disbursement in the case of loans for purchase of seed and manure, given by the Agricultural Department.

(b) and if so, the maximum time interval permitted under each head ; and

(c) the steps taken to ensure promptness in the disposal of loan applications in (a) ?

The Hon. Sri K. Koti Reddi :—*Clauses (a) and (b)* :— The following time limits have been prescribed in respect of some of these matters :—

(i) For the disposal of loan applications for the purchase of pumpsets and agricultural machinery under the Madras Land Improvement and Agriculturists' Loan (Pumping Installations and Agricultural Machinery or Plant) Rules, 1933, where the applicants require the advice of the Industries Department–four months.

(ii) For Loans other than those in (i) above, including applications for loans for the purchase of pumpsets and agricultural machinery, where the applicant does not require the advice of the Industries Department-2 months.

The above provisions apply to cases of sanction as well as refusal. They also apply to applications for loans for the purchase of seed and manure.

It is also incumbent under the Takkavi Manual that no delay in payments should be allowed to occur after a loan order has been issued.

*Clause* (*c*) :—The Board of Revenue has been empowered to sanction special staff for the speedy disposal of loan applications and Collectors have been authorised to employ them in anticipation of sanction in accordance with a scale prescribed in the Takkavi Manual. In addition, the Government have also issued orders fixing a reduced time limit of 10 days for filing objections for the grant of loans in proprietary estates, and a week for the issue of encumbrance certificates by the Sub-Registrars.

Sri K. Krishna Rao:—మీరు పంపుసెట్లకు యిచ్చేటటువంటి అప్పునుగురించి seeds, manures గురించి యిచ్చేటటువంటి అప్పులను గురించి మాత్రమే చెప్పారు. దానిని గురించి వుండే time limit చెప్పారు. అదీగాకుండా Deputy Collectors విషయంలో లేకపోతే Tahsildars విషయంలోగాని, వాళ్ళు Agricultural Loans Act క్రింద యితర Improvements Act క్రింద యిచ్చే loans విషయంలో యెంత maximum అంటె ఫలానా time లోపుగా refuse అవాలనేది యేదైనా వున్నదా? అంటే Deputy Collectors విషయంలో అనండి, Tahsildars విషయంలో అనండి లేదంటే collectors విషయంలో అలాంటి ఫలానా time లో యిచ్చేది, refuse చేసేది అనేనిర్ణయం వున్నదా ? అదివుంటే enforce చేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—వున్నాయనే నేను నమ్ముతానండి. ఇది తక్కావి లోన్సు మాన్యుయల్ (Thakkavi Loans Manual) ప్రకారము enforce చేస్తారని నా నమ్మకం. అట్లాలేకుండా ఏమైనా ఆలస్యం జరిగిన విషయాలుంటే, వాటిని నా notice కు తీసుకు వస్తే, నేను తప్పకుండా చర్య తీసుకొంటాను.

Sri K. Krishna Rao :—నెల్లూరు తాలూకాలో వర్షాలుపడి, వరదలు వచ్చిన తరువాత అప్పటినుంచీ యీ రోజువరకు, అంటే (1½) ఒకటిన్నర సంవత్సరములవరకు, loan applications pending లో వున్నాయి. అందువల్ల Time limit అనేది ఏమైనా వుందా ? ఆ limit వుంటే దానిని transgress చేస్తున్నారా?

The Hon. Sri K. Koti Reddi :—వెంటనే మీకు జవాబు వచ్చేస్తుంటుంది.

[27th February 1954

Sri G. Yellamanda Reddi :—అధ్యక్షా ! ఈ తక్కావి అప్పులు విషయంలో అనేకమంది అర్జీలు పెట్టి యింతవరకు అప్పు రాక రెండు మూడు సంవత్సరాలుగా తిరుగుతున్నారు. ఒకవైపున Collectors రైతులు డబ్బు తీసుకోవడం లేదని ruturn యిస్తున్నారు. ఈ anarchy తొలగించడానికి ప్రభుత్వము యేమైనా చర్యతీసుకొంటుందా? సరిగా రైతాంగానికి యీ అప్పులు ముట్టునట్లు చూస్తారా?

The Hon. Sri K. Koti Reddi :—అదంతా విచారించి అటువంటి provisions వుండి ఆలస్యం జరుగుతే, అట్లా ఆలస్యం యెందుకు జరిగిందో కనుక్కొంటాను. అట్లా provisions లేకపోతే, వాటి సంగతి యేమైనా తెలుపవలసివస్తుంది. ఆ ప్రకారము ;nstructions యిస్తాను.

Sri V. Sri Krishna :—ఈ అప్పులను మంజూరుచేసే విషయంలో జరుగుతున్న ఆలస్యం గురించి చాలాకాలంగా complaints ఉన్నవి. ఈ విషయం మద్రాసు అసెంబ్లీలో యెప్పటినుంచో వస్తున్నది. దీనికి సంబంధించినంతవరకు యిప్పటికైనా ప్రత్యేక శ్రద్ధవహిస్తారా? అని అడుగుతున్నాను.

The Hon. Sri K. Koti Reddi:—నా notice కు యింతవరకు రాలేదు. ఇప్పుడు నా నోటీసుకు తీసుకువచ్చారు, కాబట్టి, తప్పకుండా తీసుకొంటాను.

Sri N. Sivarami Reddi:—ఈ అప్పుల విషయంలో Revenue Inspectors, Tahsildars అప్లికేషను ఒకటికి 50 రూపాయలు మొదలుకొని 100 రూపాయలువరకు లంచాలు తీసుకొంటున్నారు. ఈప్రభుత్వం యేర్పడినప్పటినుంచీ ఈవిషయమై యేమిచర్య తీసుకొన్నదని నేను అడుగుతున్నాను. Specific cases ప్రభుత్వదృష్టికి తెచ్చినా లాభం లేకుండా ఉంది ఇది గొంగళిలో అన్నంతింటూ, వెంట్రుకలు యేరిపారవేసుకొన్నట్లుగా వుంది. కాబట్టి దీనిని అరికట్టడానికి ఏవిధమైన చర్య తీసుకుంటారు ?

The Hon. Sri K. Koti Reddi :—Specific cases మాత్రమే కాదు. మెంబర్లు కొంతవరకు సహాయముచేసి, ఋజువు నోటీసుకు వస్తే, తప్పులు తెలిసివుంటే, కావలసిన సాక్ష్యము సేకరించి నిజము చెప్పించినట్లైతే, ఈ కేసులపై చర్యతీసుకోవడం సులభంగా వుంటుంది. ప్రతి దినము పిటిషన్లు వస్తున్నాయి. వీటిని తిరిగి C. I. D. కు పంపిస్తాము.

విచారణ అంతాచేస్తే యేమి జరుగుతుందంటే, అప్పటికి కొంతమంది సాక్ష్యము చెప్తారా? ఇంతలోపులో tribunal కు పంపిస్తే యేమి మార్పులు జరుగుతుందో యేమో పోలీసువారు అడుగుతే మీరు చెప్ప లేదంటారు. సాక్ష్యము తేలదు. ఎక్విటల్ అవుతుంది, నన్ను యేమి చేయమంటారు? ఏమి సాక్ష్యములేనిదే వారి గొంతుకకోయ మంటారా? లేక, మీ నోటీసుకు కూడావచ్చివుంటే, మీరేమిచర్య తీసుకుంటారు? చెప్పండి!, మొట్టమొదట వూరికే Government యేమిచేస్తారనిఅడగకండి.

*Method of Election to Panchayats.*

* 195 Q:—Sri G. C. Kondayya: Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether the Government propose to retain or scrap the method of election to panchayat boards by show of hands?

The Hon. Sri P. Thimma Reddi:—The question is under consideration.

పంచాయితీల elections కు చేతులుయెత్తే విధానము కాకుండా రహస్య బ్యాలట్ పద్ధతిలో elections జరిపించుటకు ప్రభుత్వము తీర్మానించింది.

Sri B. Sankarayya:—నిన్న మొన్న కూడా చేతులు యెత్తే పద్ధతిలో జరుగుతూంటే, చేతులు యెత్తే పద్ధతి ప్రభుత్వం అనుసరించదని రద్దుచేయ నిశ్చయించిదన్నారు. అది యెప్పుడు నిశ్చయించింది, అది యెప్పుడు అమలులోకి వస్తుంది?

The Hon. Sri P. Thimma Reddi:—నిన్న మొన్న అంటే -

Sri B. Sankarayya:—నిన్న, మొన్న చేతులు ఎత్తే పద్ధతిలోనే నెల్లూరు జిల్లాలో రామతీర్థం పంచాయితీబోర్డు election జరిగింది. అధ్యక్షుని ఎన్నిక కూడ చేతులు యెత్తేపద్ధతినే జరిగింది.

The Hon. Sri P. Thimma Reddi:—సభ్యులు చాలా విషయాలు యేమిటో చెప్తున్నారు. అవి జరిగింది నిన్ననా? మొన్ననా? ఇప్పుడు వారేమి చెప్పినా తీర్మానించబోతున్నాము. అందువల్ల, Assembly కి రాకముందే యిక్కడ అగత్యం లేకుండా జరిగింది.

Sri Ch. Ramalingayya :—రహస్యపద్ధతి అంటే, యింతవరకు వుండే ballot పద్ధతిగాక శ్రీ శంకరరెడ్డిగారు తెచ్చిన మార్పుపద్ధతా ?

The Hon. Sri P. Timma Reddi :—ఇది secret ballot. అది ఎక్కడైనా జరిగినప్పుడు, అది యెప్పుడైనా చూచివుంటే అడగండి.

Sri Ch. Ramalingayya :—అధ్యక్షా, Major Panchayat Boards లో ప్రెసిడెంటుకున్నూ, మెంబర్సుకున్నూ సఖ్యతలేక, అధ్యక్షులను direct elections లో యెన్నుకోన్నదానివల్ల యిబ్బంది వుంది. దానిని ప్రభుత్వము మార్చేదానికి ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi :— ఆలోచిస్తుంది.

Sri B. Krishnamurthy Rao :— అధ్యక్షా. రహస్య వోటింగు వయోజన వోటింగు పద్ధతిపైన రాష్ట్రమంతటా పంచాయితీ బోర్డులలో జరిపేటప్పుడు అయేటటువంటి ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందా ?

The Hon. Sri P. Thimma Reddi :— దానిని గురించిన వివరాలు తెలియవు. తెలుసుకొని కావాలంటే చెపుతాను.

Sri V. Sri Krishna:—శ్రీ రామలింగయ్యగారు వేసిన ప్రశ్నకు మంత్రిగారు సమాధానము చెప్పలేదు. రహస్య బ్యాలట్ పెడతామని వాగ్దానం చేశారు. యిప్పుడు కొన్నిచోట్ల మార్కుచేసే పద్ధతి అమలు పరుస్తున్నారు. రహస్య బ్యాలట్ అంటే, యింతవరకు బ్యాలట్ paper మార్కు చేయకుండా తీసుకువెళ్ళి పెట్టెలో వేసే పద్ధతా ? లేక మార్కుచేసి తీసుకువెళ్ళి పెట్టెలో వేసే పద్ధతా ?

The Hon. Sri P. Thimma Reddi:—వారావిధంగా భావించే వరకు యిప్పుడువుండే secret ballot, secret ballot గా యెంచుకోవలసివుందని చెపుతున్నాను.

Sri V. Sri Krishna:—Secret ballot లోనే రెండు పద్ధతులు మీరు తీసుకువచ్చి పెట్టారు. ఆ రెండింటిలో యేదని చెప్పి అడుగుతున్నారు. మార్కుచేసే పద్ధతా, ballot వేసే పద్ధతా ?

The Hon. Sri P. Thimma Reddi :—రెండు పద్ధతులు వాడుకలో లేనట్లు సభ్యులకు తెలుసు. ఒకేపద్ధతి secret ballot వాడుకలో వున్నదని చెపుతున్నాను.

Sri G. C. Kondayya :—రాష్ట్రంలో చాలా ప్రాంతాలలో యింకా elections జరుగవలసివుంది. ఇప్పుడు యీ statement నుండి అవి secret ballot పద్ధతిలో జరుగుతున్నా యనుకోవచ్చునాండి ?

The Hon. Sri P. Timma Reddi :—అవి ఆ విధముగా జరుగుతాయనుకోవాలసి వుంటుంది.

Sri V. Rama Rao :— ఇదివరలో అమలులో వున్నటువంటి secret ballot రెండురకాలుగా జరుగుతున్నది. ఒకటి ballot paper మార్కు చేయకుండా తీసుకువెళ్ళి పెట్టెలో వేయడం, రెండు మార్కు చేసి పెట్టెలో వేయడంజరిగింది. అందువల్ల యేదో మాకు స్పష్టంకాలేదు,

The Hon. Sri P. Thimma Reddi:—కావాలంటే ప్రత్యేక ప్రశ్న వేయండి.

*Motor Traffic Rules.*

*196 Q.—Sri K. Krishna Rao :—Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether in the case of alleged violation of traffic rules by public motor vehicles all the three kinds of action as below are initiated by the Police simultaneously in the case of such vehicles:

(1) seizing of badge and licence of drivers and conductors of vehicles:

(2) suspension of licences of drivers and conductors of vehicles; and

(3) filing a case against the driver and conductor ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— The answer is in the negative. The nature of the action that may be initiated in each case will depend on the gravity of the offence.

Sri K. Krishna Rao :— ఆ మూడు లేకపోతే యేదో రెండు simultaneous గా తీసుకుంటారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—అవసరాన్ని బట్టి, తప్పును బట్టి అంటే, చిన్నతప్పు అయితే ఒకచిన్నదానితో సరిపోతుంది. [illegible]ంచెం ప్రమాదకరమైన పరిస్థితులు యేర్పడి ఏదో మనుష్యులు కొందరు [illegible] సంభవిస్తుందనుకోండి. అలాంటప్పుడు వాడి బాడ్జిమాత్రమే

27th February 1954]

తీసుకోవచ్చు. అదిచాలాతక్కువ punishment. Next step వాడిమీద case పెట్టడమో, లేక driving licence రద్దుచేయడమో, ఈరకంగా వుంటుంది. అన్నిటికీ, సామాన్యంగా ఒకేతప్పుకు, ఒకే శిక్ష వేయండి అంటే, యిది యెట్లా చెప్పగలము. మొదట కొంచెము చిన్న accident అయి, చాల ప్రమాదకరమైన accident కాకపోతే చిన్న శిక్షతో సరి పోతుంది. లేదా పదిమంది passengers ను ticket లేకుండా overload చేస్తాడు అనుకోండి అప్పుడు యింకా చిన్న punishment, యేవో badge తీసుకుపోవడం, బెదిరించడంతో సరిపోతుంది. మీరు అన్నిటికి ఒకేరకంగా చెప్పుమంటే చెప్పడం చాల కష్టము. ప్రభుత్వములో ఆలా గున శాసనము చేయలేము.

Sri T. Lakshminarayana Reddi :—ఈ drivers, యజమానుల వుత్తర్వు ప్రకారము overload చేస్తున్నారు. కాబట్టి యీ overload charge చేసినప్పుడు, drivers licences cancel చేయకుండా, యజమానులే జుల్మానాలు చెల్లించేటట్లు ప్రభుత్వం చట్టం సవరిస్తుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi:— జుల్మానాలు వేయటం కాదు. వాళ్ళబస్సులు అన్నీ suspend చేస్తున్నాము. నూటికి 99 యిప్పుడు suspend అయి చాలావున్నాయి. ముఖ్యంగా అసలు bus owners కే చాల నష్టం వస్తుంది driver ఒక్కడికేకాదు.

Sri T. Lakshminarayana Reddi :—Drivers కు punishment లేకుండానే చాలమంది drivers నష్టపడ్డారు. కాబట్టి ఆపద్ధతి లేకుండా ప్రభుత్వము ప్రయత్నం చేస్తుందా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—అది ఎట్లా అవుతుంది. Drivers, conductors బస్సులో వుంటారు. Drivers, conductors కు శిక్షవేయకుండా ఎక్కడనోవుండే వాడిని hang చేయమంటారా? మీరే చెప్పండి. టి. లక్ష్మీనారాయణరెడ్డి గారి theory correct యేమోగాని, ప్రభుత్వ theory correct కాదు. అలా యీప్రభుత్వములో జరుగదు.

Sri M. Veerabhadram :—Overloading చేసిన సందర్భంలోనే, licences seize చేయటం, తరువాత Drivers licences ను suspend చేయటం, తరువాత bus ను suspend చేయటం, యిటు వంటి punishments విషయం ప్రభుత్వానికి తెలుసునాండి ?

[27th February 1954

The Hon. Sri N. Sanjeeva Reddi:— అంత severe గా పరిస్థితినిబట్టి వుంటుంది. ఈ మధ్య ఒకతూరి, ఒక appeal లో ఒకటి నేను చూచాను. 42 మందిని overload చేసి, top లో, వెనుకా, ముందూ, తీసుకుపోయారు. ఒకతూరి మూడు, నాలుగుమంది టిక్కెట్లు యివ్వకుండా వుండడము జరిగింది. Overload అంటే అన్ని పోవరులోడ్డే. 40 మందిని top లో, గిఫెలోవేసి, హానికరమైన ప్రదేశాలలో తీసుకొని పోవడమూ పోవర్ లోడ్డే అది gravity ని బట్టి వుంటుంది. యింకొకటి కూడా చెప్పడం మరచిపోయాను. ఒకతూరి punish చేస్తే, యింకొక తూరి చక్కబడితే పరవాలేదు. ఎన్నిపర్యాయాలైనా punish చేయండి. ఒక్కొక్క bus ను 10 సార్లు punishment చేసినా, యీా తప్పునే commit చేస్తూనే వుంటారు. ఒక bus ను ఒక సంవత్సరంలో ఎనిమిది పర్యాయాలు punish చేశారు. అలాంటివారిక route కూడ తీసి వేశాము. నిన్న three, four days back న నాకు వచ్చిన files లో, 8 పర్యాయాలు 1953 సంవత్సరంలో అతనికి ఒక శిక్షవేశారు ఇంకా (తొమ్మిదవ) 9th time మళ్లీ జనవరిలో commit చేస్తే, I thought the best thing was to cancel the permit. Permit ను కొట్టి వేశాము. అలాంటప్పుడు gravity ని బట్టి circumastances ను బట్టి వుంటుంది. అందరికీ ఒకే punishment యివ్వడం కష్టం.

Sri K. Krishna Rao :—ఒకే crime కు రెండు, మూడు punishments వుంటున్నాయా ?

The Hon. Sri N. Sanjeeva Reddi :— పరిస్థితులనుబట్టి వుంటాయి, అని (loud laughter).

Sri M. Veerabhadram :-City bus service కు సంబంధించి నంతవరకు overload విషయంలో, ప్రభుత్వం యింకా కొంచెము rules ను relax చేస్తుందా ? కారణం యేమిటంటే పట్నాలలో వుండే టప్పుడు crowd యెక్కువగావుంటుంది. వాళ్ళను తీసుకువెళ్ళడం అంటే అనేకయిబ్బందులకు గురికావలసివస్తుంది. అలాంటి విషయల్లో rules ను relax చేస్తుందా ప్రభుత్వము ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—చూస్తాము. ఇందులో ఇబ్బంది లేక, ప్రమాదము లేకపోతే ఆలోచిస్తాము.

27th February 1954]

*Damage due to floods in East Godavari district.*

* 197 Q.—Sri C. V. K. Rao: Will the Hon. the Minister for Land Revenue be pleased to state the extent of damage suffered in East Godavari district on account of the recent floods and the steps taken by the Government to relieve distress?

(a)

The Hon. Sri K. Koti Reddi :—A statement containing the particulars required is placed on the table of the House.

Sri C. V. K. Rao :—అధ్యక్షా, వరదల నష్టాన్ని గురించి Revenue Board Member శ్రీ సత్యనాథన్ గారు ఒక report తయారు చేశారని వినికిడి. ఆ రిపోర్టుకాపీలు సభ్యులకు అందజేస్తారా ?

The Hon. Sri K. Koti Reddi :—గవర్నమెంటు వుపయోగ మునకు చేశారు కాని దీనిని యావన్మంది మెంబర్లకు యివ్వాలన్న అవసరంలేదు.

Sri C. V. K. Rao :—అటువంటి మెంబర్ల మీాద ఆధారపడి గవర్నమెంటువుందికదా ? అటువంటి మెంబర్లకు తెలియజేయకుండా దానిని రహస్యంగా వుంచటం Government వుద్దేశ్యము యేమిటి అని అడుగుతున్నాను.

The Hon. Sri K. Koti Reddi :- కొన్ని కొన్ని విషయాల్లో వుంటాయి. Government తమ officers పంపించిన reports కొంత వరకు confidential గా కూడ వుంటాయి. అందువల్ల అన్నిసంగతులు మెంబర్లకు, ప్రజలకు తెలుపవలసిన అవసరము లేనప్పుడు తెలుపకుండా వుంటాము.

Sri Y. V. Krishna Rao :—జననష్టం విషయంలో ప్రభుత్వము వారు —

Mr. Speaker :-ప్రశ్న వినబడలేదు. No answer.

Sri Pillalamarri Venkateswarlu:-వీటిలో కొన్ని confidential విషయాలు వున్నాయన్నారు. వరదలకు సంబంధించినంతవరకు యేలాంటివి confidential గా వుంటాయో తెలియజేస్తారా ?

---

(a) Vide Appendix II on page 515 Infra.

[27th February 1954

The Hon. Sri K. Koti Reddi :-Confidential, non-confidential అన్నికలసి వుంటాయి.

Sri Pillalamarri Venkateswarlu :— వరదల విషయంలో confidential విశేషాలయొక్క nature అనుకుంటున్నారు. ఏలాంటివి confiidential అంటారు ?

The Hon. Sri N. Sanjeeva Reddi :—వరదలకు సంబంధించి నది కాదు. అందులో వుద్యోగస్థుల carelessness గాని, వారి తప్పులు గాని, పరిస్థితులుగాని, punishment చేయవలసినవిగాని, మొన్న వుంటాయి అందులో. మీరు యెట్లాగుంటారో అంటే జ్యోతిషంచెప్తారా? (loud laughter.)......

Sri Pillalamarri Venkateswarlu :—ఇప్పుడు సంజీవరెడ్డిగారు సమాధానం చెవుతూ వుద్యోగుల యొక్క carelessnessకు confidential అన్నారు. వుద్యోగస్థుల carelessness వీటన్నింటికి కారణం అని అన్నారు. ఇంతమంది నష్టపడడం యేవిధంగా confidential ? అలాంటి వారిని punish చేస్తారా ?

The Hon. Sri N. Sanjeeva Reddi : It is confidential.

*Koru cultivation.*

* 199 Q.—Sri T. Lakshminarayana Reddi : Will the Hon. the Minister for Land Revenue be pleased to state whether the Government have any proposal to stop eviction of tenants (Koru cultivation) from their Koru lands by landlords ?

The Hon. Sri K. Koti Reddi :—There is no proposal in respect of eviction of tenants from their Koru lands in particular. Government are considering the question of protection to tenants in general.

Sri T. Lakshminarayana Reddi :—'కోరు' అంటే కూడా, [illegible]ంటారు కాబట్టి కౌలుదారుల చట్టాన్నైనా protection ఇచ్చేదానికైనా యేమైనా చేస్తారు ? కనుక నిర్దుష్టంగా యెప్పుడు ప్రభుత్వము చేసేదానికి వీలవుతుందో అనేదానికి ప్రభుత్వమును చెప్పమని [illegible]న్నాను.

27th February 1954]

The Hon. Sri K. Koti Reddi :— కోరు cultivation ను గురించి special మొంతో వుంది కాబట్టి అదిచేస్తుందా లేదా అని చెప్పము కాని general గా tenants protection కొసము ఆలోచనలో వుంది. బిల్లు తయారవుతోంది.

*Special Officers to District Boards.*

* 200 Q.—Sri Vavilala Gopalakrishnaiah :- Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state—

(*a*) whether the Government propose to appoint non-officials instead of officials as Special Officers to District Boards:

(*b*) the districts in which they propose to do so; and

(*c*) what are the qualifications required for these Special Officers ?

The Hon. Sri P. Thimma Reddi :—(a) The answer is in the negative.

(b) Does not arise.

(c) Does not arise.

అలాంటి ఆలోచన యేమీ లేదండి.

Sri K. Rajagopala Rao :—Mr. Speaker, మంత్రిగారు తగిన సమాధానం చెప్పలేదు. What are the qualifications required for the Special Officers?

The Hon. Sri P. Thimma Reddi :—అసలు మనిషే లేకపోతే పేరు యెట్లా పెడతావయ్యా ?

Sri Vavilala Gopalakrishnaiah :— Non-Official special officers ను వేస్తున్నారుగా!

The Hon. Sri P. Thimma Reddi :—మీరు యెక్కడ అడిగింది non-official. ప్రశ్న జూడండి.

*Travelling Allowance to Reserve Police.*

* 201 Q.—Sri T. Nagi Reddi :- Will the Hon. the Deputy Chief Minister be pleased to state whether the Government have any proposal to increase the travelling allowance now paid to the Reserve Police in the State?

The Hon. Sri N. Sanjeeva Reddi :—(a) There is no such proposal.

62

[27th February 1954

*Loans to Hill Tribes.*

* 202 Q.—Sri K. Venkatanarayana Dora:- Will the Hon. the Minister for Land Revenue be pleased to state—

(*a*) whether any representations have been received by the Government for granting loans to the Hill Tribes in Salur Agency villages; and

(*b*) if so, the action thereon?

The Hon. Sri K. Koti Reddi:—(a) No such representations have been received by the Government.

(b) Does not arise.

అలాంటి ఆలోచన యేమీాలేదండి

*Taluk Boards.*

* 203 Q.—Sri G. Sivasankara Reddi:- Will the Hon. the Minister for Local Administration and Agriculture be pleased to state whether there are any proposals to revive taluk boards?

The Hon. Sri P. Thimma Reddi:- The answer is in the negative.

Sri N. Sivarami Reddi:-ఇటీవల జిల్లాబోర్డుల బిల్లుమీాద చర్చ జరిగిన సందర్భంలో యీా జిల్లాబోర్డులను రద్దుచేసే నిర్ణయంగురించి కేవలం ఒక్క casting vote తోనే నిలుపుకోవడం జరిగింది. House లోను బయటావున్న అభిప్రాయాల దృష్ట్యా, ప్రభుత్వము యీా అభిప్రాయమును యేమైనా మార్చుకొంటారా?

.The Hon. Sri P. Thimma Reddi:-ఈ ప్రశ్న చాలా అసందర్భపు ఉపప్రశ్నగా కనబడుతోంది.

Sri G. Siva Sankara Reddi:—ఈజిల్లాబోర్డులస్థానే మరేలాటి సంస్థలనైనా స్థాపించ దల్చుకొన్నారండి?

The Hon. Sri P. Thimma Reddi:-అది ఆలోచనలో వున్న [illegible] తెలిసిన విషయమే.

27th February 1954]

Sri B. Sankarayya:-ఏయే విషయాలపైన యిప్పుడు ఆలోచిస్తున్నారు? యింతకుముందు ఆలోచించిన వాటి పర్యవసానము చెప్తారా?

The Hon. Sri P. Thimma Reddi :-తెలియ జేస్తారు.

Mr. Speaker :—The question hour is over.

---

## Point of Order re: Privilege Motion

Sri Vavilala Gopalakrishnaiah :—నిన్న నా privilege motion మీాద ruling యిస్తూ మద్రాసు Legislative council భవనం ఇతర సమావేశాలకు ఇచ్చారని తమరు చెప్పారు. అక్కడ ఇచ్చినది council భవనం మాత్రమేనని Assembly భవనం కాదని తమకు తెలియజేస్తున్నాను.

Mr. Speaker :—It is out of order. How can any point of order arise now?

Sri Vavilala Gopalakrishnaiah :—లేకపోతే personal explanation యిస్తానండి.

Mr. Speaker :—What is the personal explanation for. Nothing has happened in the House, which requires personal explanation. That question was already over.

Sri Vavilala Gopalakrishnaiah :—నిన్న యేమైనా బదులు యివ్వమన్నానా?

Mr. Speaker :—It does not arise now. It is out of order please. There is no question of disorder in the House so as to enable the Hon. Member to raise a question of order.

Sri Vavilala Gopalakrishnaiah :—అయితే నిన్నను submit చేసినదానికి అందుకునేను personal explanation యిచ్చుకొంటానండి.

Mr. Speaker :—Personal explanation to whom and for what? No please. The Hon. member will, please, take his seat.

We are now resuming discussion on the yesterday's resolution.

# RESOLUTIONS

## ESTABLISHMENT OF HIGH COURT FOR THE STATE OF ANDHRA

(Contd.)

Sri V. Sri Krishna :—అధ్యక్షా! ఈ హైకోర్టు తీర్మానంమీద నిన్నటిదినమునుంచి చర్చలు జరుగుతున్నాయి. హైకోర్టును విశాఖపట్టణములో ఏర్పాటుచేయాలి అన్న తీర్మానమును ఈసభముందు ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టడం మాకేమీ ఆశ్చర్యం కలిగించలేదు. కారణం ఏమిటంటె, మద్రాసు శాసనసభలోగల ఆంధ్రశాసనసభ్యుల ప్రత్యేక సమావేశంలో రాజధాని నిర్ణయ సందర్భంలో కర్నూలు ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధానిగా ఉండాలని ఆకస్మిక నిర్ణయం జరిగినపుడు హైకోర్టును తాత్కాలికంగా విశాఖపట్టణంలో పెట్టాలి అంటారని మాకు తెలిసినదే. అందుచేత ఈవిషయంగురించి మాకంత ఆశ్చర్యం ఏమీ లేదు.

ఆంధ్రరాష్ట్ర తాత్కాలిక రాజధాని నిర్ణయం చాలా అపసవ్యమైనది. ఆఅపసవ్యమైన నిర్ణయాన్ని గురించి ఆలోచించితే ఆనిర్ణయం రాయలసీమ ప్రజలను మభ్యపెట్టటానికి మాత్రమే చేయబడిందని స్పష్టమవుతుంది. క్రితం శాసనసభాసమావేశంలో రాజధానిని 3 సంవత్సరముల తరువాత విశాఖపట్టణమునకు, అప్పటికి విశాలాంధ్ర ఏర్పడకపోతే, మార్చాలని ఒకతీర్మానమును ప్రవేశపెట్టారు ఇపుడు విశాఖపట్టణములో హైకోర్టును తాత్కాలికముగా పెట్టాలని అంటున్నారు. ఇక్కడ రాజధాని తాత్కాలికమే తరువాత ఈరాజధానిని శాశ్వతంగా విశాపట్టణానికి మార్చాలనికదా, ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఇలాగ చేసినట్లైతే రాజధాని హైకోర్టు విశ్వవిద్యాలయం మూడుకలసి విశాఖ చేరుతున్నాయిగదా! అలాంటి పరిస్థితులలో రాయలసీమకు జరిగే అపకారము ఆలోచించారా? ఎంతడబ్బు అనవసరంగా ఖర్చవుతుంది? కేవలం ఈవిధమైన అపసవ్యమైన నిర్ణయములు చేయటంవల్ల ప్రజల క్షేమార్థం ప్రయోజనం ఉండదు. కర్నూలు తాత్కాలిక రాజధాని అని నిర్ణయించడం రాయలసీమ ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రమే ఉపయోగపడింది. అసలు ఈ నిర్ణయములు చూస్తే క్రితంశాసనసభాసమావేశంలో సాగి సూర్యనారాయణరాజుగారు చెప్పినట్లు 'విశాఖపట్టణంలో హైకోర్టు, కర్నూలులో రాజధానిఉంటే,' రాయలసీమనుంచి ఎవరైనా

హైకోర్టుకురావాలంటే విశాఖపట్టణముకు 600మైళ్ళు ప్రయాణంచేయాలి. విశాఖపట్నంనుంచి రాజధాని కర్నూలుకు రావాలంటే ఆప్రాంతం వారు 600 మైళ్ళు ప్రయాణం చేయాలి. గుంటూరు ప్రాంతం ప్రజలు, హైకోర్టుకు పోవాలన్నా, రాజధానికి పోవాలన్నా అటు 300 మైళ్ళు ఇటు 300 మైళ్ళు మొత్తం 600 మైళ్ళు ప్రయాణంచేయాలి. మొత్తం అందరూ 600 ల మైళ్ళు ప్రయాణం చేయవలసియుంటుంది అందువల్ల ఇప్పుడు హైకోర్టు తీర్మానమునుబట్టి చూస్తే సాగి సూర్యనారాయణ రాజుగారు చెప్పిన విషయమును ఆలోచించే ప్రభుత్వం ఈతీర్మానమును చేసిందా అని అనుమానం వచ్చుచున్నది. ప్రభుత్వం ఇచ్చట రాజధానిని ఏర్పాటు చేసేనిమిత్తం దాదాపు 50, 60 లక్షల రూపాయిలను ఖర్చుచేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బందికిగాను గొప్ప డేరాలనువేశారు. ఒక్కొక్కడేరాకు 2,700 రూపాయలు ఖర్చు పెట్టబడినది. ఇప్పుడు సిబ్బందికిగాను దాదాపు 350 buildings ను కట్టడం జరుగుతోంది. ఆఫీసులకు కొన్ని buildings ను కట్టడం జరుగుతున్నది. దీనికి ప్రభుత్వం చాలాడబ్బుఖర్చుచేయుచున్నది. ఇదివరలో డేరాలకుపెట్టిన ఖర్చుఅంతా అనవసరమే అవుతుందిగదా? ఈ కర్నూలు నిర్ణయం అసలు రాయలసీమ ప్రజలకు మేలుచేసిందా? ప్రాజెక్టులు కావాలంటే డబ్బులేదని ప్రభుత్వం రాయలసీమ వాసులకు యీ పీకివేసిన డేరాలను చూపెడుతుందా? మొదట విశాఖపట్టణంలో హైకోర్టునుంచి ఆప్రాంతానికే రాజధానినికూడా తరలించాలని వీరి ఉద్దేశ్యము. అలా చేసినట్లైతే అసలు రాయలసీమ ప్రజలకు రాజధాని, హైకోర్టుకూడా ఉండవు. ఈ నిర్ణయాలు కేవలం రాయలసీమ ప్రజలను మోసపుచ్చుటానికే అని ఇపుడు అర్థమగుచున్నది. దీనివల్ల రాష్ట్రంలో చీలికలు, ప్రాంతీయ దురభిమానాలు, విభేదాలు ఏర్పడ్డాయి ఇచ్చట ఎలాగూ buildings కట్టబడుతున్నాయి కనుక, ఇపుడు హై కో ర్టు గుంటూరులో స్థాపించితే దానిని మరల అచ్చటినుంచి కర్నూలుకు చాలా సులభంగా మార్పుచేసుకోవచ్చును. చాలా తక్కువ ఖర్చుతో కూడుకున్న పని యిది. అందువల్ల ఈవిషయమై ఆలోచించవలయునని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. ఇప్పుడు హైకోర్టు file తగ్గించాలని, హైకోర్టును ఒకమూల పెట్టాలని చెప్పడం చాలా అపసవ్యంగా ఉన్నది. హైకోర్టు దూరంగా పెట్టినంతమాత్రాన హైకోర్టుకు చాలామంది వెళ్ళడం మాని వేస్తారు. దేశంలో తగువులు ఎక్కువగా ఉంటవు అనడంలో అర్థంలేదు.

[Sri V. Sri Krishna] [27th February 1954

హైకోర్టు అనేది అందరికీ అందుబాటులో ఉండాలి. చాలామంది పేదవారు మద్రాసు హైకోర్టుకు వెళ్లలేక వాళ్లకు క్రిందకోర్టులలో అన్యాయం జరిగినా తిరిగి appeal చేసుకోలేక చాలా కష్టపడుతున్నారు. అసలు హైకోర్టుఅందరికీ అందుబాటులో ఉండినట్లైతే అందరికీ సౌకర్యంగా అందరికీ డబ్బు ఖర్చు ఎక్కువ కాకుండా ఉంటుంది రాయలసీమలోనుంచే చాలా కేసులు వస్తాయి. అందుచేత ఆ కేసులను అరికట్టే నిమిత్తమై హైకోర్టును చాలదూరంగా ఉంచాలి, అందుచేత హైకోర్టును విశాఖపట్టణంలో పెడుతున్నాము అన్నారు. ఈ విధంగా అపసవ్యమైన మాటలు ప్రభుత్వపక్షంవారు చెప్పటం చాలా పొరపాటు అని చెప్తున్నాను. అసలు హైకోర్టుకు వచ్చేఫైళ్లలో 3 వ వంతు అన్నీ గుంటూరునుంచే వస్తున్నాయి. అందువల్ల గుంటూరు లోనే పెడితే బాగుంటుంది. అందరికీ సౌకర్యంగా ఉంటుంది. హైకోర్టు దూరంగా ఉన్నంతమాత్రాన కేసులు తగ్గుతాయని చెప్పడం, ఈ విషయాన్ని సాకుగా తీసుకొని హైకోర్టును విశాఖపట్టణంలో పెడుతున్నాం అని చెప్పడం అపసవ్యంగా ఉన్నది. విశాఖపట్టణంలో చాలా బిల్డింగులున్నాయి. అక్కడ సిబ్బందికి కూడా గృహవసతి ఉంటుంది అన్నారు. జస్టిస్ వాంఛూగారు ఇచ్చిన రిపోర్టులో ఏమనివున్నదీ? విజయవాడ గుంటూరుల మధ్య రాజధాని పెడితే బాగువుంటుంది, గుంటూరులో కూడా చాలా బిల్డింగులు ఉన్నాయి, ఆ ప్రాంతంలో శాశ్వత రాజధానినే ఏర్పాటు చేసుకోవచ్చు అని వున్నది. అలాంటపుడు గుంటూరులో ఎందుకు Capital గాని, High Court గాని పెట్టలేదు ? యిటువంటి నిర్ణయములు చేయడం వల్ల ప్రాంతీయ విభేదములు రెచ్చగొట్టి రాష్ట్రమును మూడు చీలికలుగా చేస్తున్నారు. ఈ ప్రభుత్వం చేసిన నిర్ణయాలు ప్రజలకు ఎంతమాత్రం యిష్టంగానూ, అనుకూలంగాను ఉండుట లేదు. ఇవుడు కనుక High Court ను విశాఖపట్టణంలో ఏర్పాటుచేస్తే అచటినుంచి మరల కదల్చడానికి వీలుండదు. చాలా ఖర్చవుతుంది. అందుచేత దానిని గుంటూరులో పెడితే అందరికీ సౌకర్యంగానూ ఉంటుంది. తరువాత కర్నూలులో బిల్డింగులు చాలా డబ్బు ఖర్చుపెట్టి కట్టారు కనుక ఇచటికి High Court ను మార్చి రాజధాని గుంటూరు, విజయవాడ ప్రాంతమునకు మార్చడానికి చాలా సులభంగానూ ఖర్చు తక్కువగానూ ఉంటుంది. ప్రభుత్వ నిర్ణయం [illegible] ప్రజల ఏమాత్రం సుముఖతను ప్రదర్శించుటలేదు.

ఈనాడు కాకపోయినా మరొకప్పుడైనా ఈ ప్రభుత్వం మారిన తరువాత అయినాసరే ఈ నిర్ణయం మార్చి రాజధానిని మధ్యప్రాంతంలో పెడతాం. రాజధానిని ఇక్కడకాకుండా చేసినప్పుడు రాయలసీమకు అపకారం చేసినట్టు అవుతుందని చెప్పారు ఇక్కడ కట్టిన భవనాలు రేపు రాజధాని మరో కేంద్రప్రాంతానికి తీసుకువెళ్ళటం జరిగితే అటువంటి సమయంలో కూడా ఇది చాలా అనువైన పద్ధతిక్రింద ఉంటుంది. అందుచేత గుంటూరులో హైకోర్టు పెట్టడం అనేది చాలా బాగుంటుంది. ఆఉద్దేశంతో దాన్ని అక్కడ పెట్టాలని మా అభిప్రాయం. పోతే ఈ రోజున విశాలాంధ్ర విషయం హైద్రాబాదు విషయం కార్ణంగా చూపుతూ విశాలాంధ్ర వస్తే ఇవన్నీకలిసి అక్కడికే పోతాయని చెప్పారు. మాకంటే కూడా చాలా చురుకైన ఉపన్యాసాలు చేశారు. అవన్నీ రికార్డయి ఉన్నాయి. విశాలాంధ్ర తెస్తాంఅని చెప్పటం జరిగింది. సాగి సూర్యనారాయణరాజుగారు ఫలానారోజుకు రాకపోతే సత్యాగ్రహం చేస్తాంఅని పొట్టి శ్రీరాములుగారివలె ప్రాణత్యాగము చేస్తానని చెప్పడం కూడా జరిగింది. అప్పుడే ఒక సంవత్సరం కాలం అయిపోయిందను కుంటాను. అలాంటి పద్ధతుల మీద ఉపన్యాసాలు ఇచ్చే సభ్యులకు మరొక విజ్ఞాపన ఏమంటే ఆంధ్రప్రజలను సమైక్యపరచే పద్ధతుల్లో మనం విశాలాంధ్రను ఏర్పరచు కోడానికి కృషిచేయాలి. కాని ఏపరిస్థితుల్లోను ఇక్కడ ఏనిర్ణయం కూడా చేయకూడదనే మొండి పట్టుతో చేస్తున్న పని ఇది అని తెలుస్తున్నది ఈ నాడు విశాలాంధ్రకు దోహదం చేకూర్చాలని చెప్పితే, కులతత్వాలని, ముందుబడ్డ ప్రాంతం వెనుకబడ్డ ప్రాంతం అని చెప్పి ఆంధ్రప్రజలలో భేదాభిప్రాయాలను పెడితే అది విశాలాంధ్రను సాధించేపద్ధతి కాదు. అది ఆంధ్ర ప్రజల ఐక్యతను సంఘీభావాన్ని సాధించడానికి పూనుకుంటే వచ్చేదేకాని ఊరికే వచ్చేది కాదు. ఈ వేళ నేను Hyderabad వెళ్ళి చూశాను. చక్కని High court buildings ఉన్నాయి. 1800 ఎకరాల విస్తీర్ణంగల యూనివర్సిటీ ఆవరణ, Maternity Hospital, Secretariat, Legislature భవనాలు విశాలమైనవి వున్నాయి. ఒక్కచిల్లిగవ్వ ఖర్చు పెట్టక్కరలేకుండా ఆఫీసులు పెట్టుకోడానికి భవనాలున్నాయి. కాని దీన్ని కేంద్రప్రభుత్వం రెండవ రాజధానిగా చేస్కానే ప్రయత్నం ఉస్మానియా యూనివర్సిటీని హిందీ యూనివర్సిటీ చేయటం ఇతర పోస్టల్ రైల్వేజోనులన్నీ ఉత్తర ప్రాంతాలతో కలిపే ప్రయత్నాలు చేస్తున్నది.

[Sri V. Sri Krishna] [27th February 1954

Hyderabad ను విశాలాంధ్ర క్రిందకు రాకుండా చేసే ప్రయత్నాలవల్ల కేవు మనతీర్మానాలు ఫలిస్తాయని ఆశించడం చాలాపొరపాటు. ఆ ఉద్దేశంతో ఓ incom tax circles ను railway zones, postal circles ను చీల్చి ఇతరప్రాంతాలతో కలుపుతున్నది. హైదరాబాదును సాధించడానికి ఆంధ్రప్రజలందరినీ ఏకీభావానికి తెచ్చి వాళ్లందర్నీ సమైక్యపరచడానికిగాను High Court గుంటూరులో పెట్టి, ఆంధ్రప్రజల ఐక్యతను ఇలాగే ఉంచి విశాలాంధ్రను సాధించమని, సమయంవచ్చినప్పుడు అక్కడికి వెళ్లడానికిగాను ఈవిధంగా High Court పెట్టాలని చెప్పి నేను విజ్ఞప్తి చేస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri V. Krishnamraja Bahadur:—అధ్యక్షా! ప్రస్తుతం మనమంతా చర్చించబోయే విషయం, ఇదివరకు అనేక దఫాలు మనం ఆంధ్ర రాష్ట్రం సాధించిన తరువాత రాజధాని స్థాపించే విషయంలో వచ్చింది. అది అందరికి తెలిసినవిషయమే. నా ముందుమాట్లాడిన సోదర సభ్యులందరు ఏమిచెప్పారంటే విశాఖపట్నం రాయలసీమ వాసులకు చాలాదూరం అన్నారు. సూర్యనారాయణరాజుగారు వాళ్లు చెప్పిన లెక్కలను బట్టిచూస్తే ఏదైనా దూరం సరిసమానంగానే ఉంటుందని చెప్పారు. విశాఖపట్నం మన ఆంధ్రదేశంలోనే కాకుండా, భారత దేశంలో కూడా చాలా పేరు గడించిన పట్టణం. అట్టి పరిస్థితులలో విశాఖపట్నంలో High Court తాత్కాలికంగా పెట్టవలసిందిగా కోరుతూ మనముందు ఉన్న ఈవిషయాన్ని ఇంతగా చర్చించడం అనేదిచాలా శోచనీయమైన సంగతని చెప్పుతున్నాను. గుంటూరులో పెట్టకుండా విశాఖపట్నంలో పెట్టడంవల్ల చాలా ఇబ్బందులున్నాయని చెప్పారు. ఇప్పుడున్న ఆర్థికపరిస్థితులనుబట్టికూడా విశాఖపట్నం యోగ్యమైనది విశాలాంధ్రవిషయంలో కూడా మాట్లాడారు. ఏనాటికైనా తెలంగాణాను సంపాదించి విశాలాంధ్రను చేకూర్చియావదాంధ్రదేశాన్ని కూడాభారతదేశానికి వెన్నెముకగా ఉండేట్టు చేయాలి. కమ్యూనిస్టు పార్టీయేకాకుండా అందరూకూడా ఈ విషయంలో ముందుకు దూకవలసిఉంది. తరువాత నేను చెప్పేదేమంటే, హైకోర్టుకువచ్చేవాళ్లందరూ చాలా డబ్బున్నవాళ్లువస్తారు. కాని పేదప్రజలు సౌకర్యం కోసంగాను గుంటూరులో పెడితే బాగుంటుందని చెప్పారు. Geographical గా [illegible]బాగానే ఉంది. మనం వర్తమానంలో ఏ పరిస్థితుల్లో ఉండి

27th February 1954] [Sri V. Krishnam Raja Bahadur]

ముఖ్యపట్టణాన్ని High Court ను స్థాపిస్తున్నాం అనే విషయాన్నిమనం ఆలోచించాలని చెపుతున్నాను. మాదృష్టిలోకూడా వైజాగ్ తాత్కాలికమని అనుకుంటున్నాం, ఎందుచేతంటే హైదరాబాద్ ఆశఒకటిఉంది. అంతేకాకుండా మద్రాసులోమన ఆఫీసులు చాలా ఉన్నాయి. వాటిని తీసుకొచ్చి గుంటూరులో పెట్టవచ్చు. విశాఖపట్నంలో భవనాలు ఎక్కువగా ఉండడం వల్ల ఇప్పుడున్న ఆర్థికపరిస్థితులలో హెచ్చు ఖర్చు పెట్టక్కరలేదు. కర్నూలులో 80 లక్షల రూపాయలు ఖర్చుపెట్టాం. సాధ్యమైనంతవరకు భవనాలు లభించే చోట పెట్టి మన కార్యక్రమం నిర్వహించాలనే అందరూచెప్పారు: అయితే ఈ ముఖ్య పట్టణవిషయంలో ఖర్చు 50 కోట్లు ఉంటే ఏమి, 60 కోట్లు ఉంటేఏమి. మన రాజధానికి తగిన పట్టణం విశాఖపట్నంతప్ప మరొకటిలేదు. రాజ భవనానికి తగిన భవనాలుకూడా అక్కడ ఉన్నాయి.

ముఖ్యపట్టణం విషయంలో మాత్రం రాజ్యాంగ తంత్రాన్ని నిర్వహించడానికి తగినస్థలం ఆంధ్ర ప్రాంతంలో ఎక్కడా లేనందువల్ల 49 లక్షలైనా 60 లక్షలైనా ఖర్చుపెట్టక తప్పదు. రాజ్యపాలనకు కావలసిన అసెంబ్లీ భవనాలు ఏగృహాస్తు కట్టడు. ఎక్కడైనప్పటికీ మన కాఖర్చు తప్పదు. తాత్కాలికంగా ఎందుకీ డబ్బుఖర్చుపెట్టాలి అనవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు మద్రాసు రాజధానిగా వున్నందువల్ల దాని పరిసర ప్రాంతాలు బాగాఅభివృద్ధిచెందాయి. అట్లాగే కొంతకాలంలో మన ప్రాంతాలలో కూడామార్పు వస్తుంది. రాజధాని పరిసరప్రాంతాలన్నీబాగా అభివృద్ధిచెందుతాయి. ఆంధ్రరాష్ట్రంలో అనేకచోట్ల ఇటువంటి పెద్దపెద్ద స్థలాలను ఎన్నుకొని వాటికి ఎక్కువ ఆర్థిక స్థోమతును చేకూర్చడమే కాకుండా కళాపోషణ కూడా చెయ్యవచ్చు. కాబట్టి తాత్కాలిక రాజధాని విషయంలో డబ్బుఖర్చు పెట్టారుఅనే ప్రశ్న అప్రస్తుతం. అన్ని భవనాలు కూడా కట్టడానికి యేర్పాట్లు చెయ్యవచ్చు. మద్రాసులో బయలుదేరిన తర్వాత వాల్తేరు వెళ్లినా గుంటూరు వెళ్లినా ప్రయాణపు ఖర్చులలో తప్ప అంతకంటె ఎక్కువ తేడాలేదు. శ్రీవాంఛూగారి రిపోర్టులో విశాఖపట్టణంలో హైకోర్టు పెట్టవచ్చునని చెప్పారు: వాంఛూ రిపోర్టుకు వ్యతిరేకంగా తాత్కాలిక రాజధానిని కర్నూలులో పెట్టారని కమ్యూనిస్టుపార్టీ చెప్పింది. కాని వాంఛూగారి రిపోర్టులో విశాఖపట్టణంలో రాజధానిని పెట్టవచ్చునని చెప్పారు. శాశ్వత

[Sri V. Krishnam Raja Bahadur] [27th February 1954

రాజధాని, శాశ్వత హైకోర్టు సమస్య ఇప్పుడు లేదుకాబట్టి దానికి దీనికి సమన్వయం చెయ్యవలసిన సమస్య ఇష్వుడు లేదు. గుంటూరు ప్రజలయెడ మాకు అయిష్టముగాని, ప్రాంతీయ దురభిమానముగాని, కుట్రగాని, ద్రోహముగాని లేదని చెపుతున్నాను. అనేకమంది ప్రతిపక్ష సభ్యులు మాట్లాడడంలో దీన్లో ఏదో కుట్ర, రహస్యమువుందని, మాయోపాయాలు జరిగాయని హెచ్చరిక చేశారు. గుంటూరులో పెడితే కుట్ర లేదని అది న్యాయమని వీరంటారు. High Court, ముఖ్యపట్టణం నిర్ణయించడంలో కుట్ర, ద్రోహము జరిగిందనడం ఎవ్వరూ వప్పుకోరు. కుట్ర, ద్రోహము చెయ్యవలసినంత అవసరముకూడా లేదు. కాబట్టి యావన్మంది కూడా High Court ను విశాఖపట్టణంలో పెట్టే ప్రతిపాదనకు సమ్మతించి ఈ తీర్మానాన్ని ఆమోదించాలని కోరుతున్నాను.

Sri N. V. L. Narasimha Rao:—అధ్యక్షా, నేను గుంటూరువాడను కాబట్టి గుంటూరుయొక్క గుణగణాలు నేను చెప్పడం బాగుండదు. అందుచేత గుంటూరు ప్రాముఖ్యాన్నిగురించి చెప్పకుండా ఈ సందర్భంలో జరిగిన శ్రీ బాగ్ ఒడంబడిక విషయంలో కొన్ని సంగతులు మనవిచేస్తాను.

మొట్టమొదట శ్రీ వాంఛూగారు ఇక్కడికి వచ్చినప్పుడు చాలా మంది వ్యక్తులు, సంఘాలు మెమోరాండము లిచ్చారు. అవన్నీ మనం క్రోడీకరించి చూస్తే ముఖ్యపట్టణంగాని High Court గాని మన దొడ్లో పెడితే బాగుంటుందనే మోస్తరుగా యిచ్చారు అవి అట్లావుండగా శ్రీబాగ్ ఒడంబడికను చేసినవారు-దానిలో బాగా నమ్మకం వున్నవారు కూడా వాంఛూగారి దగ్గరకు పోయి ఏది ఎట్లా వున్నా శ్రీబాగ్ ఒడంబడికలో ఉన్న విషయాలు చాలా ముఖ్యమైనవనిన్నీ అవి తు. చ. తప్పకుండా జరగాలని చెప్పారు. వాంఛూగారి రిపోర్టులో ముఖ్యపట్టణము, High Court తాత్కాలికం అయితే అట్లా అనీ, శాశ్వతమైతే ఇట్లా అనీ కొన్ని ఏర్పాట్లు చేశారు. తర్వాత శ్రీ రాజగోపాలాచారిగారి దయవల్ల మీరు మద్రాసులో ఉండడానికి వీలులేదు, మీరు వెంటనే వెళ్లిపోతేనేగాని మీకు రాష్ట్రం రాదన్నారు. అప్పుడు మనం తాత్కాలిక రాజధాని ఎన్నుకోవలసివచ్చింది. అప్పుడు ఈ పెద్దలందరు–

ముఖ్యంగా కాంగ్రెసువారు, ప్రజాసోషలిస్టుపార్టీవారు, కృషికార్ లోక్ పార్టీవారు రాజకీయ సంబంధమైన సమావేశాలు జరుపుకున్నారు. అప్పుడు రంగాగారు ముఖ్యపట్టణం తిరుపతిలో వుంటే బాగుంటుందన్నారు. తర్వాత మద్రాసులో ఒకసభ జరిగింది. ఆసభకు శ్రీ వేమారెడ్డిగారు అధ్యక్షులు. అక్కడ శ్రీబాగ్ ఒడంబడికయొక్క ప్రాముఖ్యం చెపుతూ మేము ముఖ్యపట్టణాన్నే వరించామన్నారు. ఈ సంగతి పత్రికలలో head lines లో పడింది. రాయలసీమవారు వరించింది ముఖ్యపట్టణము, అది తిరుపతిలో వుండాలని సూచించారు. తర్వాత గవర్నమెంటు ఎస్టేట్ లో పంతులుగారి బసలో కాంగ్రెసువారు, ప్రజాసోషలిస్టుపార్టీ వారు, కృషికార్ లోక్ పార్టీవారు కలిసి ఒక నిర్ణయానికి రావాలని అనుకున్నారు. తిరుపతని కొందరు, అనంతపురమని మరికొందరు అదే విధంగా కర్నూలని ఇంకా కొందరు వాదించారు. చివరికి కర్నూలును వరించారు అందరూ కలిసి. ఆసభలో శ్రీబాగ్ ఒడంబడికను గురించి ముఖ్యనాయకులందరు ఉపన్యాసాలిచ్చారు. శ్రీబాగ్ ఒడంబడిక ఒక పంచమ వేదము, 6 వ వేదము, వేదాలకన్నాకూడా చాలా గొప్పదని, దానిని చదివినా, విన్నా, చూసినా బొందితో కైలాసమని, దాని నెవ రైనా ధిక్కరించి ఖండించిన, వాడికి రౌరవాది నరకమని, అది మహోత్కృష్టమైన గ్రంథమని దానిని పోలిన గ్రంథం మరొకటి లేదని చెప్పారు. మనవారికింకా పద్యాలు రావుగాని లేకపోతే ఏ శతకాలో, గ్రంథాలో వ్రాసి ఉండేవారు. నేనాసభలో శ్రీబాగ్ ఒడంబడికనుగురించి మాట్లాడుతూ అది history కాదు, geography కాదు, ఒకవేళ కలియుగంలో ఏమైనా చెపితే దానిని నెగ్గించుకునే మనిషికూడా లేడు, కాబట్టి దానిని మీరు చివరివరకు నిర్వహించలేరు, ఏదోవిధంగా దానిపేరు చెప్పుకుని ఇప్పుడు వోట్లు కొస్తే రేపు అదే మిమ్మల్ని తిరిగి కొడుతుందేమోనని చెప్పాను. అది అప్పుడు నవ్వులాటక్రిందకు పోయింది.

[At this stage Sri T. Lakshminarayana Reddi occupied the Chair.]

చివరికి కర్నూలు తాత్కాలికరాజధాని అన్నారు. అది ప్యాసయింది. కాని వెంటనే High Courtను తరలించడానికి అవకాశం లేక పోయింది. ఆంధ్రరాష్ట్రచట్టంలోకూడా 1956 సం॥రం వరకు High Court మద్రాసులోనే వుండవచ్చునన్నారు. మళ్లీ ఇక్కడ ప్రథమ సభలో తాత్కాలికరాజధాని అయిన కర్నూలును ఇక్కడినుంచి తర

[Sri N. V. L. Narasimha Rao] [27th February 1954

లించడానికి విశ్వప్రయత్నం చేశారు. ముఖ్యంగా రాయలసీమవారికి కృష్ణ, గుంటూరు జిల్లాలలో వుండే ప్రముఖులకు చాలా తీవ్రమైన యుద్ధం జరిగింది. యుద్ధం జరిగినప్పుడు మామూలుగా విషయాలు వాటంతట అవే జరుగుతూవుంటాయి. పూర్వం యూనివర్శిటీ విచారణ వచ్చినప్పుడు కృష్ణాజిల్లా వారు గోదావరి జిల్లావారు దెబ్బలాడుకునే సమయంలో, తెలివితేటలుగల విశాఖపట్నం జిల్లావారు సమయం చూచి దాన్నికాస్తా విశాఖపట్టణం పట్టుకుపోయారు. కృష్ణాజిల్లావారికి రాయలసీమవారిమీద, రాయలసీమవారికి కృష్ణాజిల్లావారిమీద, నమ్మకం లేకపోవడం మంత్రివర్గం వారుగ్రహించి కర్నూలునుంచి తాత్కాలిక రాజధాని వెళ్ళిపోతున్నదని దానికి చక్రం అడ్డం వేశారు. అప్పుడు నేనూవున్నాను. ఈ capital ను అదనుచూచుకొని మెల్లిగా విశాఖపట్నం తీసుకువెడితే మంచిదని ఒక యెత్తువేశారు. విశాలాంధ్రవస్తేసరేసరి లేకపోతే ముఖ్యపట్నం గాని హైకోర్టునుగాని విశాఖపట్నంలో పెట్టేపక్షంలో అప్పట్లో పోటిస్తామన్నారు. రాయలసీమవారు ఆత్మహత్యచేసుకుంటే మేము ఇప్పుడీగండం తప్పిస్తామన్నారు. ఇంకొకదారిలేక అప్పట్లోవప్పుకున్నారు. వప్పుకున్నతర్వాత సవరణనెగ్గింది. ఉపముఖ్యమంత్రిగారు నిద్రలేచారు. కోపోద్రేకంతో లేచి కర్నూలు శాశ్వతరాజధానికాదు, గుంటూరే శాశ్వతరాజధాని అనిచెప్పి పై తీర్మానాన్ని నెగ్గకుండా చేసుకున్నారు. సమయానికి ఆసాకు చూపించకపోతే ఈపాటికి ముఖ్యపట్టణం విశాఖపట్టణంలో వుండేది. అప్పట్నుంచి ఏవో గండాలు ఈ cabinet కి వుంటూనే వున్నాయి, మాబోటివాళ్లు అడగకుండానే గండాలు తప్పిస్తున్నారు. గండాలుతప్పించిన తర్వాత ఏరుదాటిన తర్వాత తెప్పతగలెయ్యామనే సిద్ధాంతాన్ని వీరు అవలంబించారు. ఏమీఅడగకుండానే ఇదివరకు శ్రీబాగ్ ఒడంబడికరీత్యా యూనివర్శిటీ ఒకచోట, High Court ఒకచోట, ముఖ్యపట్నం ఒకచోటవుండాలనేసిద్ధాంతాన్ని అమలులో పెట్టాలనే వారు న్యాయదృష్టితోచేస్తారని మాబోటివాళ్లు కొంతమంది ఆశించారు. ఆశించ నక్కరలేదు, అంతా స్పష్టంగా చెప్పారు. Prose order లో గుంటూరులో High Court పెట్టే విషయం మీకు రేపు గవర్నరు ప్రసంగంలో చెబుతాం అన్నారు. [illegible]ద్దిగా ఇంగ్లీషువచ్చు. గవర్నరుగారి స్పీచ్ 4, 5 సార్లు చదివాను, [illegible]నేమో ఎక్కడైనా గుంటూరు అని వున్నదేమో అని. [illegible] అనుకున్నాను. అయిపోయింది. తరువాత ఇక్కడ

పంతులుగారు అమాత్య శేఖరులు అయిన తరువాత శ్రీకాకుళంనుంచి కర్నూలువరకు విజయయాత్ర చేస్తుంటే నేను వారికి సందర్భపడి మెమొరాండంకూడా ఇచ్చాను. గుంటూరుపరిస్థితులు వారికి చెప్పనక్కరలేదు. అది carrying coal to New castle అన్నట్లుంటుంది. అయితే తరువాత హటాత్తుగా కాబినెట్ తీర్మానం వచ్చింది విశాఖపట్టణం అని. ఇంత తొందరగా మద్రాసునుంచి ఎందుకు లేవతీస్తున్నారా అంటే ఒకవిశేషం జరిగింది. High Court జడ్జీల సెలక్షనులో మనం ఒక రాష్ట్రమని మద్రాసువారు మరచిపోయారు. మనలను అడగకుండానే జడ్జీల నియామకం అయిపోయింది. అడుగలేదనే ప్రమాదంతప్ప జడ్జీల నియామకంలో పొరపాటు జరుగలేదని నా అభిప్రాయం. మనంచేస్తే అంతమాత్రం బాగా చేస్తామనే నమ్మకంలేదు. Previous చరిత్రనుబట్టి, ఆ ఒక్క నిర్ణయానికే తిరుగబడి హైకోర్టు రేపే తీసివేయాలి అని మంత్రిశేఖరులు అందరూ కత్తులు తీసారు. విశాఖపట్నం విశేషం ఏమిటంటే, "ఆవేళ వాళ్ళు గండం తప్పించారు. మేము పడిపోడానికి సిద్ధంగా వున్నాంకదా, వారు చాలా సహాయంచేసారు, అందుచేత వారు అడిగారు, మేము ఇస్తాము" అన్నారు. మరి శ్రీబాగ్ పాక్టు సంగతి ఏదో తాటాకుల్లో వ్రాసినట్లుంది. అది అంతా మనస్సులో పెట్టుకుంటారా; అనేక High Court తీర్పులు over rule అయినాయి కదా అన్నారు. కనుక శ్రీ బాగ్ పాక్టును present గా ఇచ్చారు.

Mr. Speaker:—రెండు నిముషాలు వుంది.

Sri N. V. L. Narasimha Rao:—నాకు 15 నిముషాలుకావాలి అని స్పీకరు గారిని అడిగాను. శ్రీబాగు పాక్టు ఏమైపోయింది అని పెద్దవారిని ముగ్గురిని అడుగుదామని రెడ్యులేటరు బ్రిడ్జి సావకాశం తీసుకొనివెళ్లాను. బెజవాడకు పంతులుగారు వచ్చారు. వెనుక కృష్ణవేణి. అక్కడ అమాత్యశేఖరులు కూర్చున్నారు. ఏమిటి శ్రీబాగు పాక్టుకు మానభంగం జరిగింది అందామా అనిపించింది. ఎదో కేకలువేస్తే. కేకలు వేసేవయస్సుకాదు, బాగుండదు అనుకున్నాను. అప్పుడు పంతులుగారి ఉపన్యాసం విన్నాను. ఆయన చెప్పడంలో చాలా గంభీరమైన ఉపన్యాసం ఇస్తారు. కాని ఆరోజున కంటిగా నడుస్తోంది. ఎందుచేతనంటే కొంతవరకు ఆశాభావం తగ్గింది. ఏదోనేను చేయాలి అనుకున్నాను కాని పిల్లలు పెద్దవాళ్లు అయినారు తండ్రిని అడ్డివేయనిస్తారా, అందు

[Sri N. V. L. Narasimha Rao] [27th February 1954

వల్ల నావల్లయేట్లా లేదనేధ్వని అందులో కనిపించింది. శ్రీబాగ్ సతి "నాకు మానభంగము జరుగుతున్నది, నీవు కాపాడలేవా అని విలపిస్తున్నది. నేనేమిచేయగలను నాపిల్లలు నామాటవినటంలేదు. నేను హైకోర్టు యివ్వలేకపోయినాను. కాపిటలు యివ్వలేకపోయినాను. మానభంగము తప్పించలేకపోయినాను. మీమాటలుమీరు నిలుపుకోలేరురా అని ఎంతచెప్పినా వినక మద్రాసులో శ్రీబాగ్ pact వేదమని ఉపపాదించినారు. ఇప్పుడు అవమానముచేసినారు. నేనేమిచేయగలను. అన్నిటికి ప్రత్యామ్నాయముగా వంతెనే యిచ్చుకున్నాను." అన్నారు. తరువాత అయన లేచిపోయినప్పుడు, మామూలుగా shake hand అనవసరం, సంజీవరెడ్డిగారిని పిలిచి ఒక shake hand విశ్వనాథంగారిని పిలిచి ఒక shake hand ఇచ్చారు. దీన్నిబట్టిచూస్తే, కృష్ణ, గుంటూరులకు నేను చేసేదివమీలేదని, అంతా వారి ఇద్దరి చేతుల్లో నేవున్నదని భావించినట్లు కనిపించినది. తరువాత పంతులుగారు గుంటూరువైపు వీపుత్రిప్పి విజయవాడ నుంచి ఉన్ముఖులయ్యారు. ఆవేళనాకు నిస్పృహ వచ్చింది.

పంతులుగారు విడిచిపోయిన పార్టీలో నేనువున్నాను. వారు నన్ను దిగవిడిచిపోయారు. ఆ పార్టీ ప్రజాపార్టీ అన్నారు. కాదు ప్రజాసోషలిస్టు పార్టీ అనుకోండి. మీరు నవ్వవచ్చుకాని, మద్రాసు అసెంబ్లీలోవున్నంత కాలం చెయ్యెత్తడం తప్ప తతిమ్మా విషయాలు నాకు తెలియవు. మా నాయకులు చెప్పిన వుపన్యాసాలే మళ్లీ ఒప్పగించారు. Sri Bagh Pact గురించి వుపన్యాసాలు మళ్లీ ఒప్పగించారు. వారి సహసాన్ని అభినందిస్తున్నాను. తరువాత మా వూళ్లోనే conference జరిగింది, గుంటూరు విషయం తెచ్చా. అనంతపురంనుండి శ్రీకాకుళం వరకు delegates వచ్చారు. వారందరూ ఏకగ్రీవంగా గుంటూరు బాగుంటుంది అన్నారు. నేనంటే ప్రాంతీయ అభిమానంతో చెప్పానవచ్చుగాని, వారందరికీ ఏమి ప్రాంతీయ అభిమానంవుంది? అనకూడదుకాని మిమ్మల్ని support చేస్తే మాకేమిస్తారు అనేవారికన్న, గుంటూరు క్రిష్ణావారు మీకు ఏమి అపకారం చేశారు? నాకు అర్థం కావడంలేదు.

రాయలసీమలో small cause నుండి పెద్ద కేసులున్న ప్లీడర్లు [illegible] ఎవరినడిగినా మూడువందల మైళ్ళ దూరంలో అందు [illegible] గుంటూరులో High Court పెటమంటారు కాని

3 రోజులు ప్రయాణం చేయవలసిన విశాఖపట్టణంలో పెట్టమని ఎవ్వరూ అనరు. అనంతపురంలో writ కు instructions యివ్వాలంటే 3 రోజుల ప్రయాణం కావలసిన విశాఖపట్నంలో High Court పెట్టవలెనని ఎవరు అంగీకరిస్తారు ? మేము ఏమి అపకారం చేసాం, వోట్లు ఇవ్వలేదని యీ విధంగా చేయడం సమంజసం కాదు. రేపు అవసరమైనపుడు వోట్లు రాని ప్రమాదం వుంటుంది. దినదిన గండం వెయ్యేళ్లు ఆయుర్దాయం అన్నది యిప్పటి పరిస్థితి. వోట్లుకావలసి నప్పుడు రైలుయెక్కి వారెవరు వస్తారో గుర్తుంచుకోండి. అప్పుడు మేము యిస్తామా ? యివ్వము. ఇవ్వన్నీ బాగా ఆలోచించు కోండి. జాగ్రత్తగా ఆలోచించుకుని చేయవలసిన పని. తమకు జరిగిన పరాభవం మాకు జరిగినట్లే భావించుకున్నాం. తమరు అమాత్యశేఖర్లుగా నున్నప్పుడు తమరు చెప్పినదానికి agree అయ్యాము. అప్పుడు తేడాలేదు. తగువులేదు. అటువంటప్పుడు మీరు యిదివరకు ఒప్పుకొన్నచోట పెట్టడానికి అభ్యంతరం ఏమున్నది ? ఇది తీవ్రంగా ఆలోచించవలసిన విషయం. ఇది విఫలమయితే దానికి జవాబుదారీ తమరే వహించవలసి వుంటుంది. అందుచేత యిది చాలా ఆలోచించవలసిన విషయంఅని మనవి చేస్తున్నాను. పాపం వేమారెడ్డి గారు అమాయకులు. అనంతపురంలో ఒకడివిజను పెడతాం అంటే నమ్మారు. ఎక్కడన్నా ఒక డివిజను పెట్టాలంటే దానిగురించి Act లో వుండాలి గాని అందులో లేనిదే ఎక్కడా పెట్టడానికి వీలులేదు. అందు చేత చివరకు ఎక్కడా పెట్టడానికి వీలు లేదు. అందుచేత చివరకు ఎక్కడా డివిజను వుండదు. అదీకాక యీ temporary, permanent అనేది ఒక పెద్దమోసము. Permanent, temporary అని ఎక్కడాఏమీ లేదు. అలాంటప్పుడు అది permanent అన్నమాట. ఆమాత్రం ఇంగ్లీషు మాకు రాదని అమాత్యశేఖరులు భావించారేమో? ఇదిచాలా తీవ్రమైన సమస్య. చాలాబాగా ఆలోచించి చేయాలి. తీవ్రంగా ఆలోచించ వలసిన అవసరం వున్నదని మనవి చేస్తూ విరమించు కుంటున్నాను.

Sri P. Venkatasubbayya :—అధ్యక్షా మహాశయా ! ఈ Capital విషయం High court విషయిం Sri Bagh Pact అనుసరించి నిర్ణయింపబడుతుందని అనేకసార్లు ప్రసంగించుకున్నాం. ఈ శ్రీబాగు pact అనుసరించి కర్నూల్లో Capital పెట్టాం అన్నారు. రాయలసీమ వారు చాలాసంతోషించారు. రేపు విశాలాంధ్రవస్తే యీ Capital ను Hyderabad కు తరలించాలి కాబట్టి దీనిని తాత్కాలిక రాజధాని

[Sri P. Venkatasubbayya] [27th February 1954

అన్నారు. ఇప్పుడు యీ High Court ను విశాఖపట్నంలో శాశ్వతంగా పెడుతున్నారు. దీనివల్ల రాయలసీమకు High Court వుండదు. శ్రీబాగు ఒడంబడిక చాలా ముఖ్యమైనదని మీరు భావిస్తే ఈ విశాఖపట్నం High Court తాత్కాలికం అని ఎందుకుచెప్పలేదు. రేపు విశాలాంధ్ర వచ్చినప్పుడు High Court ను కర్నూలుకు తరలిస్తారని హామీయిస్తూ యీ శాసనసభలో ఒక ప్రకటనచేస్తే రాయలసీమయందు మీకున్న అభిమానమును మేమునమ్ముతాం. అంతేగాని రాయలసీమ వారిని అమాయకుల్నిచేసి వారికి రాజధాని High Court యీ రెండింటిలో ఏదీరాకుండా చేయడం విషాదకరం, ఆత్మవంచన. అయితే మీరీవిధంగా మాట్లాడుతూ చివరకు వోటింగు సమయంలో ప్రభుత్వపక్షం వోటు చేస్తారేమి అని మా ప్రాంత ప్రజలు అడుగవచ్చు. దానికి నాసమాధానం వ్యక్తిగత అభిప్రాయాలు ఏమైనప్పటికి పార్టీ క్రమశిక్షణకు బద్ధుడను కావలసివున్నది అని. పార్టీ నిర్ణయాల ప్రకారం మెజారిటీవారి నిర్ణయం మైనారిటీవారు ఆమోదించడం ప్రజాస్వామిక సూత్రము, కనుక పార్టీలో మెజారిటీ సభ్యులైనటువంటివారు సమగ్రంగా ఆలోచనచేసి రాయలసీమకు న్యాయం చేయాలని మనవి చేసుకుంటూ విరమించు కుంటున్నాను.

Sri K. V. Ramesam:—Sir, I crave the indulgence of brother members for speaking in English, because I want to express my feelings on this subject in English.

(Hon. Members: ("Telugu, Telugu").

Temporary Chairman (Sri T. Lakshminarayana Reddi: There should be no compulsion.

Sri K. V. Ramesam:—I request my hon. friends to excuse me on this question. I feel that I would express my feelings better in this way on this subject. It is only on this subject alone.

Sri K. Rajagopala Rao :— ఇంగ్లీషు అర్థముకాని సభ్యులు వున్నారు గనుక తెలుగులో translate చేయిస్తారా?

Temporary Chairman (Sri T. Lakshminarayana Reddi): There is no precedent for compelling him. It should be left to his discretion.

27th February 1954]

Sri K. V. Ramesam:—Mr. Speaker, Sir, several, points have been raised in the debate regarding the location of the High Court. I am very sorry that my hon. friend, Sri P. V. R. Gajapathi Raju, a representative from Vizianagaram, has come forward to say that there is no principle or basis on which the Cabinet has given a decision to locate the High Court at Visakhapatnam. I am sorry that he has not understood the principle on which the decision has been arrived at. First of all, we have to see whether we are to adopt the principle of centralisation or decentralisation in the matter of the location of the High Court or the Capital. It is impossible under the present set of things to locate the High Court and Capital at Kurnool. There is no accommodation at Kurnool to locate both these institutions. Therefore the question of locating the High Court at Kurnool can be ruled out without any difficulty. Then the other question crops up, that we should accept the principle of decentralisation. Of course there are certain advantages and disadvantages in this just as there are advantages and disadvantages in centralisation. Because Madras happened to be a very big city which has grown during centuries, it is capable of housing the High Court as also the Capital. But unfortunately our State is an infant State and we have not developed a place suitable to locate both these institutions. Therefore we have no other alternative but to accept one for the capital and another for the High Court. As suggested by some members, it may be possible later on to shift both these institutions to a place like Hyderabad which is a great city. But at present I doubt whether it wohld be possible to have Hyderabad as our capital. Therefore that position also is not possible. The next question therefore is, which is the best place for the location of the High Court. In the matter of the location of the High Court, there are two or three points which deserve special consideration. The Judges, the lawyers and the litigant public are all interested. First let us take the question of the Judges. My submission is this: We have at Visakhapatnam, a salubrious climate which is suitable for judicial temper. From our experience we find that though there is vacation for the courts, yet during the other days in summer, it is almost impossible to carry on the administration of justice happily. That is the every day experience of every lawyer in all the courts in all the districts. But so far as Visakhapatnam is concerned, even in hot summer, it will be possible to carry on the

[Sri K. V. Ramesam] [27th February 1954

administration without the slightest difficulty. Therefore, it is found necessary to fix upon Visakhapatnam as the most suitable place. It suits the judicial temperament very well.

Secondly it is contended that the volume of work from Guntur is the largest. But I would like to tell my hon. friends that Guntur is not the only place which supplies cases to the High Court. Chicacole, Visakhapatnam, East Godavari, West Godavary and Kistna districts also supply the greatest volume of work. We find from our experience that these districts give greater work to the High Court than Guntur district.

Then it is suggested that Guntur being the central place, it will be accessible to all the districts. I submit one point here. After all Guntur is not far away from Visakhapatnam. It is 10 or 12 hours run by rail. So far as Rayalaseema is concerned, it is already admitted that the volume of work there is comparatively very little. Therefore there is nothing to complain that the lawyers of this place or the litigants of this area find great difficulty to go to Visakhapatnam. Therefore, from whatever aspect you look at it, from the point of view of the litigants or the lawyers or Judges, I submit that Visakhapatnam is the best suited, and there very many facilities are available there.

There is another point also which we have to take into consideration. Because of the aerodrome facilities there, it will be possible to fly to Delhi to seek immediate redress in important matters. Again under Section 36 of the Andhra State Act, only the principal seat of the High Court is to be fixed at a place. There is therefore the possibility of creating divisional benches. Sri N. V. L. Narasimha Rao said that there is no possibility of creating such a bench. But that is not correct. Section 36 of the Act, if it is read and understood correctly, resolves this difficulty felt by Mr. Narasimha Rao. Therefore, that question also about the difficulties of the Rayalaseema people in cases of emergencies, does not stand scrutiny.

It is said that the location of the High Court is simply the result of secret compromises between the Government on the one side and the members of the Visakhapatnam district on the other. I am asbsolutely sorry for this suggestion. It is not true. Visakhapatnam is genuinely suited for the location of the High Court and there is no [illegible] of compromise between the various parties. It is

27th February 1954] [Sri K. V. Ramesam]

the only place suitable for the location of the High Court. I therefore request all members, irrespective of their party considerations, to accept the proposal of the Government and support the location of the High Court at Visakhapatnam only.

Mr. Speaker:—ఇప్పుడు మన speeches ను తెలుగు shorthand లో తీసికొనడము చాల యిబ్బందిగా వున్నది. మనము మాట్లాడేది ఒకటి, రిపోర్టులో వ్రాసేది ఇంకొకటిగా కనబడుతున్నది. కనుక tape recorder ను ఏర్పాటుచేసుకుంటున్నాము. 6-30 p.m. కు demonstration జరుగుతుంది. కాబట్టి మీరంతా వినవలెనని కోరుతున్నాను.

Sri M. Narayanaswamy:—అధ్యక్షా, High Court విషయములో యిప్పుడు కొందరు మిత్రులు మాట్లాడారు. High Court విషయమై ఒకరు అక్కడ బిల్డింగులు వున్నాయనీ, మరొకరు అక్కడ శీతోష్ణస్థితి చాలా సమశీతలంగా వుంటుందని, యీలాంటి వాదనలు చేశారు. రాజధాని నిర్ణయం విషయంలో గౌ. శ్రీ. తిమ్మారెడ్డిగారు కర్నూలులో ఖూనీలు జరుగుతాయి గనుక ఇక్కడ capital వుండాలన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక వున్నది గనుక, దానిని ఆధారముగా చేసుకొని, రాయలసీమలో రాజధాని వుండాలని ఒకరు, మరొకరు అనంతపురంలో వుండాలని యీవిధంగా పెద్దమనుష్యులు తెలుపుతూ వచ్చారు. ఈ విధంగా తర్జన భర్జనలు జరుపుతూవచ్చారు. కాని యీనాడు యీ తీర్మానం ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఏ సూత్రాలను ఆధారం చేసికొని High Court ను విశాఖపట్నములో పెట్టుతున్నారో వివరముగా చెప్పక పోవటం అనేది చాలా లోతైనవిషయం. High Court విశాఖపట్నంలో పెడదాం అన్నారు. అక్కడ శీతోష్ణస్థితి బాగుందన్నారు. ఒకనాడు కలకత్తా ప్రభుత్వ క్షేత్రముగా వుండేది. అటువంటి దానిని ఢిల్లీకి యిప్పుడు మార్చలేదా? అది శీతోష్ణస్థితినిబట్టి మార్చారంటారా? అంతే కాకుండా అక్కడ బిల్డింగులు ఎక్కువవున్నాయి, గుంటూరులో లేవని చెబుతున్నారు? ఈమధ్యను Law Minister గారు Chief Secretary గారు ఆంధ్ర దేశములోని ముఖ్యనగరాలు పరిశీలించి ఒక రిపోర్టు ప్రభుత్వమునకు యిచ్చారు. అది వాస్తవ విషయాలు చెబుతుంది. గుంటూరు వచ్చినప్పుడు అక్కడ, బిల్డింగులు వున్నాయని చెప్పి పరిశీలించారు,

[S. M. Narayanaswamy] [27th February 1954

విశాఖపట్నంలో గొప్పగా బిల్డింగులు వున్నాయని వారు చెప్పారా? గుంటూరులో బిల్డింగులు లేవని చెప్పటం వాస్తవంగాదు. ఎవ్వరూ నమ్మరు. ప్రతిపక్షమునుండి ఒక మిత్రులు మాట్లాడారు. అందుకు నాకు, ఇంకా కొంతమందికి చాలా సంతోషముగా వున్నది. రాయలసీమలో యీనాడు Capital తాత్కాలికం అని చెప్పుచున్నారు, అది మారి నప్పుడు రాయలసీమకు, మిగిలేది ఏమివున్నదని వారు అడిగారు. "మాకు ప్రభుత్వం High Court యిస్తామనిచెప్పి, యీనాడు దగాచేసి బుట్ట దాఖలు చేస్తున్నారని"కూడా వారు చెప్పారు. అందుకని హామీలకు ఎవరు సంతోషపడరు. హామీల విలువ ఏరకంగా ఎగిరిపోతున్నది యీ వుపన్యాసాలలో స్పష్టమవుతునేవున్నది. అందువల్ల ప్రభుత్వం యిచ్చే హామీలకు గాని వాగ్దానాలకుగాని, విలువలేదని చెప్పవచ్చును.

కనుక ఈ వాగ్దానాల విలువ ఎంతో గమనించవలెనని కోరుతున్నాను. మన ప్రభుత్వం యీనాడు రాజధాని విషయములోగూడ Hyderabad కు సమీపములో వుంటామని, ఎగిరిపోతామని విశాలాంధ్ర పేరునుకూడా వాడుతున్నారు. కొంతమంది, యిదే సమయములో, ఇది temporary Capital, Hyderabad కు ఎట్లాగూ పోతాము, అంత వరకు కర్నూలును ఒప్పుకున్నామని చెప్పుతున్నారు.

విశాఖపట్నం, చాలా సమీపమా? అందుకని యీనాడు High Court ను విశాఖపట్నంలో ప్రభుత్వం పెట్టుచున్నదా? ప్రభుత్వాన్ని బలపరిచే సభ్యులు-ప్రజలకు స్పష్టము చేయకుండా, మధ్యపెట్టి ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి- దానిని బలపర్చమని అడుగుచున్నారు. ఇలాంటి తీర్మానం, ఆంధ్రజాతిని ఐక్యపర్చడానికిగాని, ఆంధ్రప్రజలు హర్షించ తగిన నిర్ణయంగాని, కాదు. ఆంధ్రజాతివారు కోరే విశాలాంధ్రకు యిది వుపయోగపడే నిర్ణయంగాదు. ఆంధ్రరాష్ట్ర స్థాపన కొరకు శ్రీపొట్టి శ్రీరాములుగారు ఆమరణ ప్రాయోపవేశముచేసిన సందర్భములో, మన నాయకులు ఏలాంటి వుపన్యాసాలు యిచ్చారో అందరికీ తెలుసును. అనాడు ఆంధ్రరాష్ట్ర స్థాపనకొరకు గుంటూరు ప్రస్తావన ఎవరు చేయలేదు. కనుక అన్నివిధాల ఒక రకంగా యీ [illegible] విశాలాంధ్ర స్థాపనకు ఆటంకము అవుతున్నది. ఆంధ్రరాష్ట్రము [illegible] ప్రాంతాల ప్రజలను ఈ తీర్మానము సంతృప్తి పరచటం [illegible] శ్రీబాగ్ ఒడంబడికకట్టుగాని, విశాలాంధ్ర స్థాపనకు

గాని, ఉపకరించకుండా ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టుతున్నది. ఈనాడు ప్రభుత్వాన్ని బలపర్చడానికి అనేకమంది వున్నారని శ్రీ నరశింహారావుగారు చెప్పారు. క్లిష్టసమయాలలో ఏవో మాటలు చెప్పి తరువాత 'ఏరుదాటి తెప్ప తెగవేసినట్లుగా' ప్రభుత్వం, మరొకవిధంగా చెప్పుచున్నది.

ప్రభుత్వాన్ని బలపర్చేటటువంటి ఇతరపార్టీ వ్యక్తులు అందరుగూడ యీవిషయాలను తీవ్రంగా ఆలోచించి ఆనాటి వాగ్దానాలకు, ప్రభుత్వం ఏరకంగా ఈనాడు ప్రజలకు అక్రమము చేస్తున్నది దృష్టిలో పెట్టుకొని గుంటూరు, సవరణను బలపర్చుమని విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri K. Malakondayya:—అధ్యక్షా, ఇప్పుడు ప్రభుత్వమువారు తీసుకు వస్తున్నటువంటి యీ High Court తీర్మానాన్ని చూస్తే, యిందులో మొట్టమొదటినుంచికూడా, యీ మంత్రివర్గం చాల కుట్రలు పన్నుతోందని చెప్పి నాకు యీరోజు చాలా స్పష్టం అవుతోంది. అందువల్లనే మొదటినుంచి Capital విషయంతో బాటు, యీ High Court సమస్యనుకూడా అది యే ప్రాంతంలో పెట్టవలెనో, దానివిషయం ప్రజల దృష్టిలో వుండటం మంచిదని చెప్పి మొదటినుంచీ మాపార్టీ చెపుతోంది. అయితే యీమంత్రివర్గం మొట్టమొదటనుంచీ యేమిచేస్తున్నది? ఈ High Court సమస్యను మొట్టమొదటినుంచీ ప్రక్కకు నెట్టుతూ, రాజధాని సమస్యను ముందుకు తీసుకువచ్చింది. ఏసమస్య వచ్చినప్పటికీ శ్రీబాగ్ ఒడంబడికను భుజాన్న వేసుకొని, గోలచేసినవారే అసలు శ్రీబాగ్ ఒడంబడికను కాలదన్నారు. శ్రీబాగ్ ఒడంబడిక ఏమిచెబుతుంది అనేది ఎవరూ గ్రహించునట్లు లేదు. రాయలసీమ ఆభ్యుదయము, ఆర్థికస్థితి, అభివృద్ధి అనిచెప్పి, చాలా విపరీతంగా ప్రచారము చేశారు. అయితే, యీరోజు, యీ శ్రీబాగ్ ఒడంబడికను యేవిధంగా నీళ్ళుకారిస్తున్నదీ కూడా చెప్పవలసిన అవసరం వుంది. రాయలసీమ ప్రజలు కూడ దీనిని గుర్తించవలసినదనికూడ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. రాజధాని గుంటూరు - బెజవాడ ప్రాంతములో పెడితే, అందరికీ అభివృద్ధికరంగా వుంటుంది. రాజధానిని కర్నూలులో పెట్టుటవలన రాయలసీమలో అభ్యుదయము వుంటుందని ఆరోజున చెప్పారు. శ్రీబాగ్ ఒడంబడికను మన్నించడంవల్ల రాయలసీమకే Capital యివ్వాలన్నారు. కాని అది తాత్కాలికం అని చెప్పారు. అయితే విశాలాంధ్ర ఏర్పడి

[Sri K. Malakondayya] [27th February 1954

Capital, Hyderabad కు పోయినప్పుడు రాయలసీమ అభ్యుదయం యెట్లా పొందుతుందో, వారి ఆర్థిక పరిస్థితి యెట్లా బాగుపడుతుందో రాయలసీమవారు గుర్తించవలసిన అవసరం వుంది. అయితే ఇదంతా రాయలసీమవారిని సంతృప్తిపరచుటకు వేసిన ఒక రాజకీయ పాచిక. నిజంగా అది తప్పు అయితే రాయలసీమ ప్రజలను బాగుపరచుటకు, వారిని అభివృద్ధి పరచుటకు అని మీరు చెప్తూ యిప్పుడు రాజధాని తాత్కాలికమని యెందుకు చెప్పాలి. శ్రీబాగ్ ఒడంబడిక నీళ్లు కారి పోయినప్పుడు అది మీరు తాత్కాలికమని యెందుకుచెప్పాలి.

మరొక విషయం : క్యాపిటల్ సమస్య యిక్కడ వచ్చినపుడు గుంటూరు-బెజవాడ ప్రాంతాలవారు ఆప్రాంతాలలో రాజధానిని పెట్టినట్లైతే మనం కొంతఖర్చు తగ్గించుకొనవచ్చునని చెప్తే, ఆరోజు డబ్బు ప్రధానము కాదని చెప్తూ యీరోజున High Court విశాఖపట్నంలో పెట్టినట్లైతే, కొంతడబ్బు ఖర్చు తగ్గించుకోవచ్చునని, డబ్బు ఖర్చుచేయ నక్కర్లేదని చెప్తున్నారు. ఆరోజున రాజధాని విషయంలో యీ అభిప్రాయము యేమైందని ఆలాగున చెప్పేవారిని, మంత్రులను అడుగుతున్నాను. ఆరోజున యెన్నో విజ్ఞప్తులు ద్వారా రాజధానిని గుంటూరు బెజవాడ పెటినట్లైతే యంతడబ్బు మిగుల్చుకోవచ్చునని గట్టిగా చెప్పాము. ఆరోజున అక్కరలేని డబ్బు ఈరోజున అవసరమైంది

మన రాజధాని, High Court, విశ్వవిద్యాలయము, యీమూడు ఒకేచోట వుండకూడదని శ్రీ బాగ్ ఒడంబడికలో వుంది. అయితే యీరోజున High Court కూడా తాత్కాలికము అని చెప్తూ విశాఖపట్టణం తీసుకువెడితే, మళ్ళీ ఒకరోజున హైదరాబాద్‌కు మన రాజధానిని మార్చవలసివస్తే రాయలసీమను అక్రమము, మోసము, నాశనము చేసినవారవుతారు. శ్రీబాగ్ ఒడంబడికకు వ్యతిరేకంచేసిన వారవుతారు. ఆంధ్రదేశానికి వుపయోగము చేయని మంత్రివర్గము అవుతుందని మీకు మరొక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజున మిత్రులు యింకా కొంతమంది మాట్లాడుతూ High Court తాత్కాలికమని చెప్పారు. తాత్కాలికమని చెప్పవలసిన అవసరం యేముందని నేను అడుగుతున్నాను.

తాత్కాలికమా లేక శాశ్వతమా అనేది యీరోజున మీరు [illegible] చెప్పలేకపోతున్నారు. అయితే యీరోజున మనం శ్రీబాగ్

27th February 1954] [Sri K. Malakondayya]

ఒడంబడిక, ఆర్థికంగా అభివృద్ధికావడం, యివన్నీ కాకుండా High Court యొక్క ప్రాముఖ్యత యేమిటో ఆలోచించి, అది ఏ ప్రాంతంలో ఉంటే జాతికి లాభదాయకంగా ఉంటుందో యోచించి ఆవిధంగా చేయడం మంచిది. అప్పుడే High Court కు కావలసిన పరిస్థితులను మనం అర్థం చేసుకోగలము. అందుచే మీరు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ప్రజలు అభివృద్ధిదృష్ట్యా చూడాలిగాని, Capital, High Court లలో వున్న రాజకీయ సమస్యలను చూస్తూ వాటిలో వుండే ప్రాముఖ్యతను ఒకప్రక్కకు పెట్టుతూ, ప్రభుత్వము కొన్ని రాజకీయపు యెత్తులు వేయడం మంచిదికాదు. High Court ను బెజవాడ-గుంటూరు ప్రాంతంలో పెట్టినట్లైతే మన ఆంధ్రదేశములో వున్నవాళ్లందరికి కొంత అందుబాటులో వుంటుందని యిది సరియైన నిర్ణయంగా వుంటుంది కాబట్టి దీనిని సక్రమంగా ఆలోచించవలసినదని మంత్రివర్గానికి విజ్ఞప్తి చేస్తూ, యింతటితో విరమిస్తున్నాను.

Sri M. R. Apparao :—అధ్యక్షా, క్రిందటి సమావేశంలో యీ Capital ప్రశ్న వచ్చినప్పుడు, buildings కట్టే demand వచ్చింది. అప్పుడు చాలామంది opposition party వారు ఒక cut motion ను move చేశారు అలా చేసి Government ను ఓడించినందువల్ల Capital అక్కడకురాదు అని నా అభిప్రాయము. కాబట్టి Government ను ఓడించదలచుకొన్నవారు నన్ను కోతతీర్మానాన్ని support చేయమంటే చేయకుండా నేను Government party ని support చేశాను. అప్పుడు మన ప్రధానామాత్యులైన శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రత్యేకంగా ఒక అనధికార రోజు ఇందుకు కేటాయిస్తామని చెప్పి అసెంబ్లీలో వాగ్దానము చేసివున్నారు. ఇప్పుడు అనధికార తీర్మానాలు రెండు వచ్చివున్నవి. వాటికి ప్రత్యేకంగా అనధికారదినము కేటాయించాలి. ఇప్పుడు ఫజల్ ఆలీ కమిటీ ఏర్పాటు చేయబడింది ఆకమిటీ 1955 April లోగా రిపోర్టు ఇవ్వాలి. నేను యిదివరకుకూడా ఇదేవిధమైన తీర్మానాన్ని బలపరచాను. అంటే Hyderabad విషయం తేలేవరకు; 1955 ఏప్రిల్ వరకు రాజధాని తాత్కాలికంగా కర్నూలులోనే ఉండాలని నా అభిప్రాయము.

High Court గుంటూరులో పెట్టినట్లయితే అందరికీ అందుబాటులో మధ్యప్రదేశంలో వుంటుందని చాలామంది మాట్లాడారు. నేను ఈవిషయమై దీర్ఘంగా ఉపన్యాసము చేయదల్చలేదు. High Court గుంటూ

[Sri Raja M. R. AppaRao] [27th February 1954

రులో పెట్టిన అందరి ప్రజలనీకూడ సంతృప్తిపరచినట్లు అవుతుందని, కావాలంటే విశాఖపట్నంలో మద్రాసులో వుండే (మద్రాసులో offices కు అద్దె క్రింద 15వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు.) offices అన్నిటినీకూడా పెట్టుకోవచ్చునని మనవిచేస్తున్నాను. విశాఖపట్నం second headquarters గా వుంటుంది. Assembly కూడ ఒక నాల్గు అయిదు నెలలు విశాఖపట్నంలో పెట్టుకుంటే చాలా బాగుంటుంది. మద్రాసులో వుండే offices అన్నికూడ అక్కడ పెట్టినట్లయితే, High Court గుంటూరులో పెడితే బాగుంటుందని ప్రభుత్వానికి, మాపార్టీ నాయకుడైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి విజ్ఞప్తిచేస్తూ, నేను యింతటితో విరమిస్తున్నాను.

Sri P. Rama Rao:—అధ్యక్షా ! ఈ తీర్మానమును ప్రవేశ పెడుతూ High Court ను విశాఖపట్టణంలో ఎందుకు పెట్టవలసి వచ్చిందో ముఖ్యమంత్రిగారు చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు High Court ను విశాఖపట్టణమునకు తీసుకువెళ్ళుతున్నారనే విషయం యిక్కడ వున్నటువంటి సభ్యులు గాని ఆంధ్రప్రజానీకంగాని ఆమోదించే స్థితిలో లేరు. అయితే వారికున్న మెజారిటీని ఒకరోడ్డు రోలరుగా శాసన సభమీద వుపయోగించుకొనవచ్చు కాని వారు ప్రజలను ఆమోదింప జేసే స్థితిలో లేరని మన అందరికి తెలుసు. ఒక తీర్మానం యిక్కడ వుంచి మీరే చర్చించుకొండని వదలివేయడం జరిగింది. అయితే యీ తీర్మానము అకస్మాత్తుగా వచ్చిందని Communist Party అనుకోవడం లేదు. మద్రాసు అసెంబ్లీలో మనం వుండగా మొట్టమొదటగా ఆంధ్ర శాసన సభ్యులు రాజధాని సమస్య చర్చించినప్పుడు కర్నూలులో రాజధాని, అనే నిర్ణయాన్ని మూడు పార్టీలు కలసి నిశ్చయించినప్పుడు, మీరు High Court ను విశాఖపట్నం తీసుకు వెడుతున్నారనే విషయం Communist party ఆరోజుననే బయలుపెట్టింది. కమ్యూనిష్టుపార్టీ నాయకుడు శ్రీ నాగిరెడ్డిగారు ఈవిషయమై హెచ్చరించడం జరిగింది. మీరు ప్రజలకు న్యాయం కలిగించడంకాక ఆంధ్ర దేశాన్ని చీల్చడానికి ప్రయత్నిస్తూ, ఒకచివర High Court, మరొక చివర రాజధాని పెట్టడంఅనేది ప్రజలపైన నిరంకుశ పెత్తనం చేయ జాలని ముఖ్యంగా పార్టీలను కూడగట్టుకొనుటకు మీ పార్టీ వొదొ-బక రాష్ట్రం వేయాలనేతప్ప ప్రజల వుపయోగమేమిటి అనే దృష్టిలో ఆలో [illegible] మీరు High Court విషయంలో ఒకనిర్ణయానికి

27th February 1954]

వచ్చారా లేదా? విశాఖపట్టణం తీసుకుపోవాలిఅని ఆలోచించుచున్నారా? అనినప్పుడు కూడా, దానికి జవాబుచెప్పకుండా తప్పుకోవడం జరిగింది. అందుచేతనే కమ్యూనిష్టుపార్టీ యీ రోజున యీ విషయం వచ్చిందంటే, అకస్మాత్తుగా వచ్చిందని ఆశ్చర్యపడడం లేదని మీ ముందు వివరించ దలచుకున్నాను. కొద్దిమంది మిత్రులు వుపన్యాసాలు చేస్తూ, విశాఖపట్టణంలో చల్లగావుంటుంది కాబట్టి వుద్యోగులు వుండడానికి సౌకర్యంగా వుంటుందని చెప్పారు. రెండవ వైపున నైసర్గికంగాచూస్తే గుంటూరు మంచిదని ఒక కాంగ్రెసు మిత్రుడు కూడా ఒప్పుకొంటున్నాడు. విశాఖట్నంలో వాతావరణం, శీతోష్ణస్థితి బాగుంటువని, ఆఫీసర్ల బాగోగుల కొరకు వారికి చల్లగావుంటుందా? లేదా? అని ఆలోచించి అచ్చట హైకోర్టు స్థాపించాలని నిర్ణయించడమా? లేకపోతే ప్రజలకు అందుబాటులోనుండి వుపయోగంగా వుంటుందని ఆలోచించడమా అనేది మనం నిర్ణయించుకోవలసిన అవసరము వుంది. అందుకనే, మనం రాజధాని విషయం చర్చించినప్పటికీ, అది ప్రజలకు అందుబాటులో వున్నదా? లేదా? అనే దృక్పథంతో ఆలోచించవలసి వుంటుందని నేను భావిస్తున్నాను. కాబట్టి మీరు యీవిధంగా తీసుకొని ఆలోచించండి. High Court ను అక్కడ విశాఖపట్నంలో పెట్టాలనే నిర్ణయమును గురించి పునరాలోచించవలసినదని చెప్తున్నాను. ఇప్పటికే ఆంధ్రదేశములో రాయలసీమ వాసులు, సర్కారు వారు అనెడు అభిప్రాయాలు యేర్పడివున్నాయి. కాబట్టి ఆంధ్రప్రజలనందరినీ ఐక్యము చేయాలని దేశంలోవుండే అనైక్యతను, దురభిప్రాయాలను రెచ్చగొట్టవద్దని కోరుతున్నాను. విశాఖపట్నం ప్రజలను, శ్రీకాకుళం వారిని, తూర్పుగోదావరి వారిని, కలిపి ఒకగూఢిపుగాచేయుటకుయీమధ్య ఆ జిల్లాల ఆంధ్ర శాసన సభ్యులను సమావేశం జరుపుట జరిగింది. ఒక వైపున ఆంధ్ర ప్రజలను సమైఖ్యపరచవలసిందని విశాలాంధ్రను సాధిస్తామని చెవుతూ రెండవవైపున బ్లాకులుగా చేయడమనేది, ఆంధ్రదేశాన్ని ముక్కముక్కలుగా, చిన్నాభిన్నంగా ఖండఖండాలుగా చేయడంకాదా? ఇట్టిపరిస్థితులలో విశాలాంధ్రను సాధించగలరా? విశాలాంధ్ర సాధించుతాము హైదరాబాదులో రాజధానిని స్థాపిస్తాము అంటున్నారు. కాని మీ చర్యలు మాత్రం విశాలాంధ్రనుస్థాపించుటకు తోడ్పడవు. దేశాన్ని అక్కడక్కడకు ముక్కముక్కలుగా చేయుటమే జరుగుతుంది. అందుచేత

[Sri P. Rama Rao] [27th February 1954

మీరు యీ యొక్క విశాఖపట్నం అనేది మానుకోవాలని నేను మిమ్ములను కోరుతున్నాను. కనుక ప్రజలందరి యొక్క క్షేమాన్ని, వుపయోగాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలోచించండి. శ్రీ బాగ్ పాక్టును భుజాన్న వేసుకువచ్చేవారు నిజంగా యిప్పుడు ఆ విషయాన్ని యెత్తడము లేదు. కా. శ్రీ విశ్వనాథంగారు అసెంబ్లీ మొట్టమొదట రాజధాని విషయం నిర్ణయించినప్పుడు మాట్లాడుతూ పెద్దలు నిర్ణయించినది శ్రీ బాగ్ పాక్టుఅని, అందరూ అట్టిదానిని గౌరవించవలసినఅవసరం వుందని, మనం ఆమాత్రం నీతికి కట్టుబడివుండాలని పెద్ద గంభీరమైన వుపన్యాసము చేశారు. దానిని యిప్పుడు చదివి వినిపించాలంటే వ్యవధిచాలదు. ఈ రోజున ఆ ఒడంబడికను గురించి యేమిచెపుతారు ?

ఆ ఒడంబడికలో High Court ఒకచోట, రాజధాని ఒకచోట, విశ్వవిద్యాలయం యింకొకచోట వుండాలని చెప్పినారు. యీ రోజున విశ్వవిద్యాలయము వున్నచోటనే, యే నీతిప్రకారం, యే శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం, హైకోర్టును విశాఖపట్నంలో పెడతారని నేను ప్రశ్నిస్తున్నాను. High Court విషయంలో దేశంలో వుండే పెద్దలు చేశారని చెప్పే శ్రీబాగ్ ఒడంబడికను యీ రోజన యీ పెద్దలు గౌరవించడంలేదా ? దేశంలో వున్నటువంటి ప్రజలందరిని ఐక్యపరచడం యెట్లాగు అని మీరు ఆలోచించడంలేదు. ఇంకా ప్రజలలో చీలికలు పెట్టి, వారిని మభ్యపెట్ట దలస్తున్నారు. ప్రజలను యీవిధంగా, యింత నష్టపెట్టి చిక్కులుపెట్టి, ప్రజలలో ఐక్యత లేకుండా చేస్తున్నారు. ఈ విధంగా చేస్తే, ప్రజలలో అసంతృప్తి హెచ్చుతుంది. ప్రజలపై మీ యొక్క పెత్తనానికి స్వస్తిచెప్పటం జరుగుతుందని, తిలోదకాలు యివ్వవలసి వస్తుందని హెచ్చరిస్తున్నాను. విశాఖపట్నం resolution ను ఉపసంహరించుకోమని, Guntur సవరణను బలపర్చాలని చెప్పుతూ నేను విరమిస్తున్నాను.

**Sri G. Latchanna** :—అధ్యక్షా, ఈ High Court తీర్మానమును ప్రవేశపెట్టడములో ఆంధ్రదేశములో యెట్లాంటి అభిప్రాయాలు ప్రజలలో కలుగుతాయో ప్రభుత్వము ఆలోచించడంలేదని మనవి చేయుచు నేను విచారిస్తున్నాను. ఆంధ్రరాష్ట్రములో, యీ రాజధాని విషయములో ఆంధ్రప్రజానీకము మొత్తంలో ఒక తీవ్రమైన వాదోపవాదాలకు, [illegible] తావుయిచ్చింది. అటువంటి తావుయిచ్చిన సమస్యను

యీ శాసనసభలో తప్పకుండా ప్రవేశపెడతాము, ప్రతిసభ్యుడుకూడా స్వేచ్ఛగా ఓటుచేసి తీర్మానించుకోవచ్చు, దీనికి యేలాటి అభ్యంతరము లేదని మన ముఖ్యమంత్రిగారు అయితేనేమి, ఉప ముఖ్యమంత్రిగారు అయితేనేమి, ఒకప్రక్క చెబుతూ, మరొకప్రక్క శాసనసభ్యులు ఆ సమస్యను గురించి చర్చించేదానికి యేలాంటి సూచనలు చేయకపోవడము చాలా శోచనీయమైన విషయమని నేను చెప్పవలసివచ్చింది. స్పష్టంగా అటు ప్రజలకు, యిటు సభ్యులకు ఒకవిధమైన వాగ్దానాన్ని చేసి, అది చర్చకు తీసుకురాకుండా వుంచడంలో, దీనిని మరుగుపర్చడంలో. ప్రభుత్వం దానిని యేవిధంగా పరిష్కరించ దలచుకొన్నారో అనే విషయం ప్రజలు ఆలోచించుకొనుటకు అవకాశము యివ్వకపోవడము ప్రభుత్వానికి సరియైన పద్ధతా? అని నేను ప్రశ్నించవలసివస్తోంది. ఇప్పటికే అనేక విధములైన ప్రకటనలు యీ రాజధాని సమస్యపై ప్రభుత్వంవారు చేశారు. డిశంబరులో చేసినది. ౫ వ ప్రకటన. ఈరాజధాని సమస్యపై మొదటి ప్రకటన రాజధాని కర్నూలులో తాత్కాలికమని అది శాశ్వతమని యెవ్వరూ శంకించడానికి అవసరములేదని రెండవ ప్రకటన. 2½ సంవత్సరములకు తరువాత విశాఖపట్నమునకు మార్చాలనేది మూడవ ప్రకటన. 1955 అక్టోబరుకు తరువాత యీ రాజధానిని విశాఖపట్నమునకు తప్పకుండా మారుస్తామని నాల్గవ ప్రకటన. ఇదంతా ఒకే రోజు కాలంలో జరిపించి, డిశంబరులో శాసనసభ సమావేశమైనప్పుడు రాజధాని సమస్య చర్చించడానికి వీలులేదనే పద్ధతి అవలంబించి అది చర్చించాలి అనే ధోరణి వచ్చినప్పుడు, ఒక cut motion వచ్చే సమయంలో చర్చకు అవకాశము యిస్తామని, శాసనసభ్యులు యెవ్వరూ పొరపడడానికి వీలులేదు అని స్పష్టంగా శాసనసభలో పరిపాలనచేస్తున్న యిద్దరు పెద్దలు కూడా బహిరంగంగా ప్రకటనచేసి, యీ శాసనసభలో సూచన యెక్కడా కనుపించకుండ వుంచటంలో యీ ప్రభుత్వ ప్రకటనలకు మనము ఏమయినా విలువ యిచ్చేదానికి, ప్రజలు యేమైనా విలువ యిచ్చేదానికి వుందా? ఇది ప్రజాస్వామ్యమా? ఇది సఖ్యత, సామరస్యము అని చెప్పుకోగలరా? దీనికి యెక్కడైనా అంతువుందా? ఈ నిందకు శ్రీ ప్రకాశం పంతులుగారిపై బాధ్యత, కర్తవ్యం, విధి వున్నవి. ఆంధ్రరాష్ట్రము చిన్నాభిన్నములై చీలికలై రాజకీయ మనేది లేకుండా, చక్కబడడానికి అవకాశము లేకుండా, సఖ్యత లేకుండా చేయడం సరియైనపద్ధతా? అని పంతులుగారిని వినయపూర్వకంగా ప్రశ్నిస్తున్నాను.

[Sri G. Latchanna] [27th February 1954

ఈనాడు, ఆంధ్ర దేశములోని ప్రజలను చీలికలు చేయడానికిని శాసనసభ్యులు అనేకసందర్భాలలో పూనుకొంటున్నారు ఈనాడు శాసనసభలో వారు అవలంభిస్తున్న విధానము, యీ High Court విషయంలో వారు అవలంభిస్తున్న విధానం ప్రజలను ఖండ, ఖండాలుగా, చిన్నాభిన్నాలుగా చీలికలు తెస్తున్నదని పంతులుగారికి వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈ హైకోర్టు విశాఖపట్నంలో పెట్టాలనేది రాయలసీమవారు, విశాఖపట్టణం జిల్లాలవారు ఏకమై కృష్ణా గుంటూరు జిల్లాల వారిని మోసంచేస్తున్నారని, కుట్రలు పన్నుతున్నారు అనే అనుమానాన్ని ఇంకా బలపర్చడమునకు మాత్రమే ఉపయోగపడుతుంది తప్ప రాష్ట్రంలో ప్రజల సౌకర్యములకు ఏమాత్రం ఉపయోగపడదు. ఇంక రాష్ట్రమును 3 చీలికలుగాచేసి ప్రాంతీయ దురభిమానాలను రెచ్చగొట్టి ప్రజలలో భేదాభిప్రాయములను తీసుకోరావటానికి మాత్రమే ఉపయోగపడుతుంది, రాజధాని స్థలనిర్ణయం చేసేటప్పుడు కూడా గుంటూరు విజయవాడ కాదు అని కర్నూలును నిర్ణయించారు. ఇపుడు రెండవది హైకోర్టు స్థలనిర్ణయ సందర్భంలోకూడా గుంటూరులో ఉండకూడదని, విశాఖపట్టణంలో ఉండాలని ప్రతిపాదన తీసుకువచ్చారు. కర్నూలులో రాజధాని అంటే రాయలసీమలో రాజధానిని విశాఖపట్టణంలో హైకోర్టును పెట్టడానికి ప్రతిపాదించుచున్నారన్నమాట. దీనివల్ల రాష్ట్రం మొత్తంలో మూడుచీలికలు ఏర్పడి భిన్నాభిన్నములై పోతుంది. ఆంధ్రరాష్ట్రం మధ్యనున్న గుంటూరు కృష్ణాజిల్లాల వారిని వేరుగా చూస్తున్నారన్నమాట. ఈ రాజధాని, హైకోర్టు సమస్యలు రెంటిని మనము సుహృద్భావంతో పరిష్కరించుకోవాలి.

Mr. Speaker :—The hon. Member can speak only for five minutes.

Sri G. Latchanna :—మా పార్టీవారు 9 మంది వున్నారు. ఈ విషయంపై మా పార్టీవారు ఎవ్వరూ మాట్లాడలేదు. నే నొక్కడినే మా పార్టీతరవున మాట్లాడుతున్నాను. అందుచేత నాకు కొంచెం ఎక్కువ వ్యవధి యివ్వాలని నేను అధ్యక్షులవారికి మనవిచేస్తున్నాను.

ఈ రాజధాని హైకోర్టుల సమస్యా పరిష్కారముల విషయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న పద్ధతి చాలా శోచనీయంగా వున్నది. ఈ సమస్యల పరిష్కారంలో అపసవ్యమైన నిర్ణయ చేసి

రాష్ట్రప్రజలలో పరస్పర భేదములు కల్పించవద్దని ప్రభుత్వానికి నేను మనవిచేస్తున్నాను. అసలు ఈ రాజధాని, హైకోర్టు సమస్యలను రెంటినీ అందరి ప్రజలయొక్క అభీష్టానికి అనుగుణంగానూ, అన్ని ప్రాంతాల ప్రజలు హర్షించేటట్లు, సమన్వయంచేసి, పరిష్కరించవలసి యున్నదని మనవిచేస్తున్నాను. ఈ హైకోర్టు రాష్ట్రంలో అందరికి అందు బాటులో ఉండాలి. హైకోర్టు విశాఖపట్టణంలో, కర్నూలులో రాజధాని అని నిర్ణయించినట్లైతే, మధ్య ప్రాంతపు ప్రజలను రాయలసీమ ప్రజలు, విశాఖపట్టణం ప్రజలుఏకమై మోసం చేస్తున్నారనే అభిప్రాయం కల్గుచున్నది. ఈ హైకోర్టును విశాఖపట్నంలో ఏర్పాటు చేసి, అనంతపురం లో ఒక division bench ని ఏర్పాటు చేయుటకు సంప్ర తింపులు జరుగుతున్నవని మేము వింటున్నాము. ఇపుడు ప్రభుత్వం అవ లంబిస్తున్న పద్ధతివల్ల మధ్యప్రాంతపు ప్రజలకు ఏమాత్రం సౌకర్యం కలుగుటలేదు. ఏదైనా నిర్ణయంచేసినట్లైతే అది రాష్ట్రం మొత్తంలోని ప్రజలందరికి సౌకర్యంగా ఉండాలి. ఈ ప్రతిపాదనను శాసనసభ ముందుకు తీసుకురావడంవల్ల రాష్ట్రంలో ప్రాంతీయాభి మానములు, విద్వేషాలు, భేధాభిప్రాయాలు కల్గుచున్నవి. హైకోర్టును 3 సంవత్సర ముల తరువాత కర్నూలుకుమార్చి, రాజధానిని విశాఖపట్టణమునకు మార్చాలి అంటే ఎంతోడబ్బు అనవసరంగా ఖర్చుచేయువలసి వస్తుంది? అందుచేత ఈ సమస్యను తగు పరిశీలనచేసి పరిష్కరించాలి అని నేను మనవిచేస్తున్నాను. ఇంకొకవిషయం ఏమిటంటే గవర్నరుకు వేసవి బసకు, వేసంగిలో శాసనసభా సమావేశానికి విశాఖపట్నంలో ఏర్పాట్లు జరుగుతున్నాయంటున్నారు. అది ఎంతవరకు నిజమో తెలి యదు. ఈ ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు అసలుకారకులు గుంటూరు కృష్ణాజిల్లాల వారేనని మనం గుర్తించాలి. అసలు ఈ ఆంధ్రరాష్ట్రం కావాలి అనే ఉద్యమం అచటనే ప్రారంభమైన సంగతి మనం గుర్తించు కోవాలి. ఈప్రభుత్వమును నడుపుతున్నాము, ప్రజాస్వామ్య సూత్రముల ప్రకారం నడుపుతున్నాము, అనే కాంగ్రెస్ పార్టీవారే ఈనాడు ఈ ప్రతిపాదనను తీసుకురావడం జరుగుతున్నది. ఇటువంటి ప్రతిపాదనలను తీసుకురావడం ప్రజాస్వామ్యానికి, ప్రజాభీష్టమునకు విరుద్ధమైనవి. ఈ సమస్యను అందరి ప్రజలకు సమన్వయంచేసి నిష్పక్షపాతంగా ఉండేటట్టు పరిష్కరించడం అవసరం. అందరి ప్రజలకు సౌకర్యం కలుగునట్లు ఈసమస్యను పరిష్కరించుటకు శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రయత్నిం

[Sri G. Latchanna] [27th February 1954

చాలి. లేకపోతే ఆయన ప్రజానాయకుడు ప్రకాశం అనిపించుకొనడానికి తగరని నేను మనవిచేస్తున్నాను.

Sri Pragada Kotaiah :— అధ్యక్షా! విశాఖపట్టణంలో High Court పెట్టాలి అన్న ప్రతిపాదనను ప్రభుత్వం తేవడముతో ఒక విషయం స్పష్టపడిపోయింది. జరిగిన పొరపాటును సరిదిద్దుకోడానికి ప్రయత్నం జరగడంలేదు. జరిగిన పొరపాటు సమర్థించుకోడానికి మరికొన్ని పొరపాట్లు జరుగుచున్నాయని స్పష్టపడి పోయింది. కృష్ణా, గుంటూరు జిల్లాల ప్రజలలో ఏదో జాడ్యం ఉన్నదని ఇపుడు ప్రభుత్వంలో నున్నవారికి ఒక అభిప్రాయం ఉన్నది. ఈ ప్రతిపాదన తీసుకురావడంవల్ల రాయలసీమ, విశాఖపట్టణం - జిల్లాలవారు కలిసి గుంటూరు, కృష్ణా ప్రాంతముల వారికి ఏదో అన్యాయం చేద్దామని ఆలోచిస్తున్నట్లు కనిపిస్తుంది. రాయలసీమవారు విశాఖపట్టణంజిల్లావారు వెనుకబడిన ప్రాంతముల వారని చెప్పి, ఏదోసాధించాలని ఆలోచిస్తున్నట్లు కూడా కన్పిస్తున్నది. కృష్ణా గుంటూరుజిల్లాలలోని ప్రజలకు శాస్తిచేయుటకుగాను ఈ ప్రతిపాదన తీసుకువచ్చినట్లు స్పష్టమవుతున్నది.

ఈ నాడు ఏ ప్రాతిపదిక పైన విశాఖపట్నంలో హైకోర్టు పెడతాం అనేది ఏమీ స్పష్టం కాలేదు. న్యాయంగా హైకోర్టు పెట్టాలంటే ఏదైన సరియైన ఆలోచన చేస్తే అది కర్నూల్లో పెట్టాలి. ఏమంటే ఇది తాత్కాలికం. విశాలాంధ్ర ఏర్పాటైతే హైద్రాబాద్ కి పోతాం, లేదా గుంటూరుకో లేదా విశాఖపట్నంకో పోవాలి. ఇలాటిపరిస్థితులలో గుంటూరు రాజధానీ లేకుండా, హై కోర్టు లేకుండాచేయడం న్యాయంకాదు. శాశ్వతంగా రాజధాని కర్నూల్లో పెడితే ఈపక్షయావత్తూ అంగీకరించి ఉండేది. ప్రతిపక్షానికి సంబంధించిన **P. V. G. Raju,** వావిలాలవారు కూడా దాన్నిసమర్థిస్తున్నారు. రాజధాని పెట్టాలంటే గుంటూరు, కృష్ణా జిల్లాలలోనే పెట్టాలి. ఈ నాడు ప్రభుత్వానికి, వస్తున్న ఆదాయంకూడా చూస్తే మధ్యజిల్లాలనుంచే చాలా ఎక్కువగా వస్తున్నది. అక్కడ జనసంఖ్య కూడ ఎక్కువగా ఉన్నది. ఈనాడు ఉన్న రాజకీయ పరిస్థితులలో విశాఖ శ్రీకాకుళం జిల్లాలవారు, రాయలసీమవారు ఏకమై కృష్ణా గుంటూరు జిల్లాలవారి మాటకు ఎక్కడా తావులేకుండా చేయాలని [illegible]రు. కాని మనం త్రవ్వుకున్న గోతులో మనమే పడతాం

అనేసంగతి మరచిపోవద్దని చెప్తున్నాను. ప్రభుత్వ బాధ్యతతో అందరిని ముందుకు తీసుకుపోవాలేగాని, అందరికి సమ్మతంగాని విషయాల్లో ప్రభుత్వం ఇలాంటి నిర్ణయం చేయడం జరిగేది కాదని నేను చెప్తున్నాను. అందుచేత ఈ విశాఖపట్నం నిర్ణయాన్ని మధ్యగా ఉన్న గుంటూరుకు మార్చి ప్రభుత్వం ముందుకు వచ్చినచో, వారు ప్రజలకు తగిన బాట చూపిన వారు అవుతారని నేను ఒకసారి పంతులుగారికి చెప్పి శలవు తీసుకుంటున్నాను.

Sri L. Lakshmana Das:—అధ్యక్షా, ఈనాడు విశాఖపట్నం వారు చాలా తెలివితేటలుగలవారని శ్రీ నడింపల్లి నరసింహారావుగారు మాకు లేని తెలివిని తీసుకువచ్చారు. నిజంగా వారివంటివారు ఒక్కరు మా జిల్లాలో ఉంటే అనేక విషయాల్లో మేము ముందుకు వచ్చేవాళ్లం అని అనుకుంటాను. వారు ఇతరులయొక్క చెడును చిత్రించడంలో చాలా ప్రవీణులు. ముఖ్యంగా, ఈ విశాఖపట్నం తీర్మానం విషయంలో శ్రీ బాగ్ పాక్టు గురించి అంతా కూడా చెప్పారు. శ్రీ బాగ్ పాక్టు గురించి అందరు అంగీకరిస్తుంటే ముందుకు వస్తారా అడుగుతున్నాను. నేటివరకు శ్రీ బాగ్ పాక్టు ఉల్లంఘిస్తున్నాంఅని చెప్పడం భావ్యమైనవిషయంకాదని చెబుతున్నాను. విశాఖపట్నం గురించి ఏదో కుట్రలు చేస్తున్నారు, కుతంత్రాలుపన్నుతున్నారని చెప్పడం న్యాయంకాదు. దీన్ని గురించి లచ్చన్నగారు చెప్పిన విషయంవింటే చాలాఆశ్చర్యం వేస్తున్నది. ఈ నాడు కుట్ర అనేదేమైనా వుంటే అది వారికి కూడా తెలిసిఉంటుంది. అటువంటి కుట్రలు ఏవీ లేవని చెప్తున్నాను. ఈ నాడు హైకోర్టు విశాఖపట్నంలోను రాజధాని కర్నూలులో స్థాపించడానికి కారణం వెనుకబడిన ప్రదేశాల వారికి ఒక విధమైన ఆశ, ఉత్సాహం చూపిస్తున్నాం అని మనం మరచిపోకూడదు. అంతేకాక ఒరిస్సాలో అనేక లక్షలమంది ఆంధ్ర ప్రజానీకం మన నుంచి దూరమైఉన్నారు. వాళ్ళను మనలో కలుపుకోవాలని ఉంటే అక్కడ విశాఖపట్నంజిల్లా వారిని కూడా కలుపుకోవాలనే అభిప్రాయముంటే వారిని విద్యావిషయంలోను ఆర్థికంగాను అభివృద్ధి పరచడం కోసం దూరదృష్టితో ఈ తీర్మానాన్ని ఆమోదించమని సభ్యులందరని నేను మనవిచేస్తునాను. విశాలాంధ్ర వస్తుందా రాదా అనే సమస్య ఈనాడు మనకు లేదు. ఇక హైదరాబాదులో భాషాప్రాతిపదిక నిర్ణయంవచ్చింది. 8, 9 జిల్లాల్లో ఆంధ్రభాషను కోర్టుభాషగా

చేసిన సంగతి మనకు తెలుసు. తాత్కాలికంగా చేసిన ఈ నిర్ణయంపై మన ఉద్రేకాలను చూపించకూడదని మనవి చేస్తూన్నాను. అయితే ఒకటి రెండు సంవత్సరాలలో పూర్తిగా తేలిపోవలసిన విషయంఇది. ఒకవేళ విశాలాంధ్ర రానప్పుడు మనమందరం కూర్చొని పూర్తిగాఅన్ని తిరిగి చర్చించుకోవలసిన విషయం కాబట్టి ఈవిషయం సభ్యులందరికి కూడా తెలియచేస్తూ విశాఖపట్నం తీర్మానాన్ని నెగ్గించాలని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

Sri Sagi Suryanarayana Raju :—అధ్యక్షా, ఈవేళ నేను చాలా అదృష్టవంతుణ్ణి అని అనుకుంటున్నాను. కారణం ఏమంటే, విశాఖపట్నం తీర్మానాన్ని ప్రభుత్వం ప్రతిపాదించిందంటే ఇది నేను చెప్పిన సూత్రం ప్రకారం అని అన్నారు. శ్రీకృష్ణగారు నేనేదో ఉద్రేకమైన ఉపన్యాసం ఇచ్చానని అన్నారు. నేనేదో ఉద్రేకంకొద్దీ 3 సంవత్సరాలలో విశాలాంధ్ర రాకపోతే అని అంటే, ఇంక రెండు సంవత్సరాలలోనే అని వారు చెప్పారు. అంటే ఒక సంవత్సరంకాలం తగ్గించేశారు. అందుచేత ప్రభుత్వం నా కోరికను మన్నించి చేశారని మీరనుకుంటే, అట్లా మీరు అందరూకూడా దయవుంచి ఈ తీర్మానం ఆమోదిస్తారని అనుకొంటున్నాను. రెండవ సంగతేమంటే శ్రీవిశ్వనాధంగారు శ్రీబాగ్ ఒడంబడికనుగురించి చెప్పారు, అన్నారు. మీతో సహకరించినంతవరకు వారు చేసిన ఉపన్యాసాలు మన్నించారు. ఇప్పుడువారు మంత్రి వర్గంలో చేరినతర్వాత వారు చెప్పిన దానిని వ్యతిరేకిస్తున్నారు. వ్యక్తిగతంగా ఎవరైనా ఒక మాట అంటే దానికి కట్టుబడి వుండాలి. వ్యక్తికి మాత్రము నీతి వుండాలి. రాజకీయాలకు నీతి అవసరంలేదు. (నవ్వు) ఉన్నమాట మనవిచేస్తున్నాను, మీపార్టీ అధికారం లోకి వస్తే ఎంతమాత్రం నీతి గానడుచుకుంటారో మేము చూడకపోము. గుంటూరు జిల్లావారు కమ్యూనిస్టులు కలిసి గుంటూరు అందరికి అందుబాటులో వుంటుంది కాబట్టి అక్కడ హైకోర్టు పెట్టాలంటున్నారు. మాక్షేమం కాదు మీరుకోరేది. తీరాఇప్పుడు తీర్మానం కన్పించేసరికి మీక్షేమం కోసం మమ్ములనందరిని హేళనగా మాట్లాడుతున్నారు. ఎంతో దూరం ఆలోచించి ఇంతకాలంగా మేము ఇటు 600 మైళ్లు అటు 600 మైళ్ల దూరం మేము రావలసి వచ్చినప్పుడు మీరందరు హర్షించారు. వెనక [illegible] తాత్కాలిక రాజధాని కర్నూలులోను హైకోర్టువిశాఖపట్టణంలోను

వుండాలంటే మా విజయనగరం మహారాజాగారు పి. వి. జి. రాజు గారు ఇటువంటి సలహా ఎవరూ చెప్పలేదని నాకు shakehand యిచ్చారు. వారు బాలనాయకులు లెండి ఏమి చెప్పినా పరవాలేదు.

ఇక పెద్దలు నడింపల్లి నరసింహారావు గారు చాలా తెలివితేటలైన వారు. మంత్రి యుగంధరు డంతటివారు. మా 40 మంది కాంగ్రెసు వాళ్లమూ కూడా ఆయనముందు పనికిరాము. క్రిందటి సారి ప్రకాశం పంతులుగారు రాజధాని విషయమై తీర్మానము తెచ్చినప్పుడు మేమేదో అదను చూచుకుని తెలివితేటలన్ని ఉపయోగించి విశాఖపట్నం తీర్మానం నెగ్గించుకున్నా మన్నారు. పైగా రాయలసీమ వారితో ఈవిషయమై కుట్ర పన్నామన్నారు. ఇందంతా ప్రాంతీయదురభిమాన మట. గుంటూరు కావాలని కోరితే ప్రాంతీయ దురభిమానముకాదుట. వారికున్నప్పుడు మాకు మాత్రం ఎందుకు వుండకూడదు? (నవ్వు) నేను వెనక చెప్పిన ప్రకారం రాజధాని యేర్పాటైనది కాబట్టి ఈ తీర్మానం మీదమాకు జయము కలగజెయ్యాలి.

Sri Bh. Lakshminarasa Raju :—అధ్యక్షా, ఈ విషయమై ఎన్నోరకరకాలైన తర్జనభర్జనలు జరిపి చాలామంది వారివారి అభిప్రాయాలు చెప్పారు. నిజం చెప్పాలంటే ఎవరిమట్టుకు వారు ఆర్గ్యుమెంట్లనే చెపుతూ యదార్థాన్ని మరిచిపోయారు. సామాన్యంగా ఏ ముఖ్య విషయం వచ్చినప్పటికి జనసామాన్యం అందరిని దృష్టిలో పెట్టుకుని మాట్లాడాలి. ఇటువంటి సందర్భంలోనే మా కొక చిన్న అనుభవము వున్నది. పశ్చిమగోదావరి జిల్లాను కృష్ణాజిల్లానుంచి వేరుచేసే సందర్భంలో జిల్లా ముఖ్యపట్టణం ఎక్కడవుండాలో జిల్లాలో వున్న ప్రజలు నిర్ణయించుకోమన్నారు. అందరికి అందుబాటులో వుండే తాడేపల్లిగూడెంలోగాని నిడదవోలులోగాని వుండాలని జిల్లాప్రజలన్నారు. గాని అప్పుడున్న పెద్దలు ఏ కారణం చేతనోగాని ఏలూరును ముఖ్యపట్టణంగా నిర్ణయించారు. అది దాదాపు అన్ని తాలూకాలకు మూలగా వుంది. ఇప్పటికీ ఆ పెద్దలుచేసిన ఆ అనాలోచిత నిర్ణయానికి సామాన్య ప్రజానీకమైన మేము తరతరాలుగా అనుభవిస్తున్నాము. అట్లాగే పెద్దలైన మీరు ప్రతి చిన్నవిషయాన్ని దూరదృష్టితో ఆలోచించకపోతే తరతరాలుగా ప్రజలు దాని దుష్ఫలితాలకు గురి కావలసి వస్తుంది. ఇంతవరకు మన లక్ష్మణదాసుగారు, సూర్యనారాయణరాజుగారు కొన్ని

విషయాలు చెప్పారు. వెనుకటికి సరిహద్దు తగాయిదాలలో 'ఏమి శాశ్వతంరా అన్నయ్యా, సరిహద్దుగోడ నీ స్థలంలోనే పెట్టుకోనియ్యి' అన్నాట్ట! (నవ్వు) మీరంతా చాలా తెలివైనవారు. యుగంధరప్రజ్ఞ గలవారు, మేము వెనకబడ్డ ప్రాంతాలవాళ్ళం కాబట్టి మా విశాఖ పట్టణం సంగతిమాత్రం మరచిపోవద్దని చెప్పారు. ఇది ఎట్లావుందంటే కొంచెం మోటుగా వుండొచ్చు గాని కష్టపడి ఆర్జించిన, రాజకీయ స్వాతంత్ర్యాన్ని అర్థము చేసుకుని న్యాయమైన కోర్కెను తీర్చాలి. ఒక కొబ్బరిచెట్టు నాటిన పెద్దమనిషి పంటవచ్చిన తర్వాత కాయలు తియ్యమంటే చెట్టెక్కినందుకు ఒకకాయ, దిగినందుకు ఒకకాయ, చంకలో పెట్టినకాయ చచ్చినా విడిచిపెట్టేది లేదన్నాట్ట! (నవ్వు) అట్లావుంది వీరు చెప్పేది. ఈ మూల కర్నూలులో ముఖ్యపట్టణము, ఆ మూల విశాఖపట్టణంలో High Court, అయితేగాని మన ప్రగడ కోటయ్యగారు చెప్పినట్లు మధ్యనున్న సర్కారుజిల్లాల వాళ్ళకున్న జాడ్యం మరెక్కడికీ ప్రాకకుండా చూడాలని. ఈ జాడ్యాలు ఒకరిని చూసి మరొకరికి ప్రాకకుండ వుంటుంది, ఇప్పటికైనా దీనిని సామరస్య పూర్వకముగా పరిష్కారం చెయ్యమని కోరుచున్నాను.

**Sri R. Siddanna Gowd:**—అధ్యక్షా, నేను శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారి సవరణను బలపరుస్తూ మాట్లాడతాను. వారి సవరణ రెండుభాగాలుగా వుంది. ఒకటవది కర్నూలులోనే హైకోర్టుకూడా పెట్టాలని, రెండవది గుంటూరులో దానిని నెలకొల్పాలని, ప్రభుత్వం సమర్థనీయంగా వుండాలంటే రాజధాని, హైకోర్టు రెండూ ఒకేచోట ఉండాలి. అంతేకాక ఇవి రెండూ ఒకేచోట వుండడంవల్ల cultural relations పెంపొందుతాయి. ఖర్చులు బాగా తగ్గుతాయి. సామాన్యంగా ప్రభుత్వ లా మెంబర్లు ఎప్పుడూ హైకోర్టుతో సంప్రదింపులు జరుపుతూవుండాలి. హైకోర్టు ముఖ్యపట్టణానికి దూరంగా వుండడంవల్ల ఖర్చు దుబారా అవుతుంది. కాబట్టి కర్నూలులోనే హైకోర్టుకూడా ఉండడం చాలా అవసరమని నా కోరిక. కర్నూలు తప్పితే గుంటూరులో పెట్టవలసినదని నేను సలహా యిస్తున్నాను. గుంటూరు అన్నివిధాలైన రహదారీ సౌకర్యాలుగల ప్రదేశం. మొదట ఒక్కటే రాజధాని పెట్టివుండవలసినది. అంతేగాక అది కాంగ్రెసు ఉద్యమము, సత్యాగ్రహోద్యమము పుట్టిపెరిగిన స్థలము. ఆంధ్ర పితామహులు, [illegible] దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారి

జన్మస్థలం. అక్కడ రాజధాని పెట్టనందువల్ల వారి ఆత్మ ఎంత పరితపి స్తోందో కదా! ఆంధ్రలో కాంగ్రెసు ఉద్యమం పుట్టి పెరిగినచోటు. అధమం హైకోర్టయినా నెలకొల్పకపోతే పంతులుగారి ఆత్మకు శాంతి కలుగదు. కాంగ్రెస్ పార్టీ వారు గుంటూరు-విజయవాడ అంటే ఎందుకు భయపడిపోతున్నారో నాకు తెలియదు. పోయినసారి గుంటూరు-విజయ వాడలో రాజధాని పెట్టాలని మనమిత్రులు అడిగారు. అక్కడ రాజధాని పెడితే కమ్యూనిస్టుపార్టీ వారు పేపర్లను గల్లంతుచేస్తారని, అక్కడ కమ్మ వారు చాలాఐశ్వర్యవంతులు ప్రబలంగావున్నారని, వారుSecratariatను ముట్టడించి జయించగల్గుతారేమోనని చెప్పారు. హైకోర్టు పెడితే హైకోర్టు జడ్జీలను సహా తమ pockets లో పెట్టుకుంటారేమో ననుకుంటున్నాను. మేము గుంటూరుకు చాలాఋణపడ్డాము. మా భావిపౌరులు భావిసంతతి వారు వారికి కృతజ్ఞులుగా వుండాలి. ఆంధ్రోద్యమము పుట్టి పెరిగింది ఎక్కడ అని మన పెద్దలను అడుగుతున్నాను. హైకోర్టును విశాఖలో పెట్టాలన్న ప్రభుత్వ ప్రతిపాదన శ్రీబాగ్ ఒడంబడికకు విరుద్ధమెట్లు అవుతుందని శ్రీ లక్ష్మణదాసుగారు అడిగారు. యూనివర్సిటి హైకోర్టు ఒకే చోటికి తీసుకుపోవడం శ్రీబాగ్ ఒడంబడిక ఉద్దేశ్యమా! ఇది కుట్రకాదా? పోయినసారి మాకు హైకోర్టు యిస్తామని చెప్పి నందు వల్లనే మేము రాజధానికి వోటిచ్చామని వారు చెప్ప లేదా? ఈనిర్ణయాన్ని మన భావిసంతతివారు హర్షిస్తారా! మన నాయ కులు, వయోవృద్ధులు శ్రీ ప్రకాశం పంతులుగారు ఏదైనా ఒక నిర్ణయం చేయించకపోతే వారికి చాలా అపకీర్తి వస్తుంది. వారొక పురుషసిం హము. ఎప్పుడూ అధైర్యాం మంటూ ఎరుగరు. శ్రీవిశ్వనాథంగారు spotless and unimpeachable character కల్గినవారు. వెనుక వారు కేంద్రప్రభుత్వ చర్యకు అసమ్మతి సూచకంగా రాజీనామా యిచ్చి నందుకు నేనెంతో అభినందించాను. కాని ఇప్పుడు ఉద్యోగంలోకి వచ్చాక వెనకటి సంగతులు మరచిపోయారు. ప్రకాశం పంతులుగారి తర్వాత ముఖ్యమంత్రి కాదగినవారు ఆంధ్రదేశంలో వారు తప్ప మరొకరులేరు. రేపు cabinet సమావేశం జరిపి గుంటూరులో గాని కర్నూలులోగాని హైకోర్టు యేర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

Then the House adjourned to meet at 11-00 A. M. on 1st March 1954.

# APPENDIX I

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

(*Vide* ANSWER TO CLAUSES *(b)* AND *(c)* OF LEGISLATIVE ASSEMBLY QUESTION NO 190 PUT BY SRI G. YELLAMANDA REDDI AT THE MEETING OF THE ASSEMBLY HELD ON 27—2—54 )

| | |
|---|---|
| 1. Total cost .. .. .. .. | Rs. 74 crores. |
| 2. Total length of the canal .. .. | 276 miles. |
| 3. Area benefited .. .. .. .. | Acres 14·71 lakhs New (4·90 lakhs wet *plus* 9·81 lakhs dry). |
| 4. Seasonal power at canal drops .. | 80,000 K W. |

5. Betterment fee.

*(a) for wet cultivation.*—

| | per acre. RS. | A, | P. |
|---|---|---|---|
| On existing wet lands under assured sources of supply. | 50 | 0 | 0 |
| On existing wet lands under precarious sources of supply. | 100 | 0 | 0 |
| On manavari lands .. .. .. .. | 150 | 0 | 0 |
| On dry lands including waste lands .. | 200 | 0 | 0 |
| *(b) for dry cultivation.*— | | | |
| Dry and waste lands .. .. .. | 100 | 0 | 0 |
| 6. *Water rate.*— | | | |
| Wet .. .. .. .. .. .. | 10 | 0 | 0 |
| Second crop wet .. .. .. ... | 10 | 8 | 0 |
| Dry ... ... ... ... ... | 6 | 8 | 0 |

7. *Additional Food Production.*—Taking the canal to be excavated in ten years, irrigation under it commencing from the fifth year and reaching full development in 12 years, the food forecast will be as follows:—

| *Year from commencement* | *Food in tons (in lakhs).* |
|---|---|
| 5th year ... ... ... ... | 0·50 |
| 6th year ... ... ... ... | 0·95 |
| 7th year ... ... ... ... | 1·20 |
| 8th year ... ... ... ... | 1·45 |
| 9th year ... ... ... ... | 1·70 |
| 10th year ... ... ... ... | 1·95 |
| 11th year ... ... ... ... | 2·20 |
| 12th year ... ... ... ... | 2·45 |

(This statement does not take second crop into account, nor the food produced under the Pennar canals).

# APPENDIX II.

## STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE.

[*Vide* ANSWER TO STARRED QUESTION NO. 197 PUT BY SRI C. V. K. RAO AT THE MEETING OF THE ASSEMBLY HELD ON 27—2—1954.]

Statement showing the damage caused by the recent Godavari Floods and the relief accorded by the Government in East Godavari district.

| *Nature of damage* : | *Relief measures undertaken.* |
|---|---|
| 1. Loss of life 91 persons. | An amount of Rs. 1,700 has been granted towards compassionate gratuity to the surviving dependants of the deceased in deserving cases. |
| Loss of cattle 2953. | The Collector was instructed to grant loans for the purchase of cattle in all deserving cases. |
| Loss of looms lost 958. | Subsidy at the rate of Rs. 25/- per loom, subject to a maximum of two looms per family has been sanctioned in 672 cases involving a grant of Rs. 16,800/-. |
| Loss of fishermens' equipment 4 boats 138 ples and 69 nets. | A sum of Rs. 2262-3-3 has been granted to enable the fishermen to replace the materials. |
| Loss of tobacco barns-646 tobacco barns were damaged. | Orders directing grant of loans under the Agricuitural Loans upto Rs. 2,000/- in each case were issued. |
| Loss of crops Acs. 1, 20, 816.64 | Pending correct appraisement of the actual loss incurred by intensive azmoish, no remissions have been sanctioned, but the Collector has been asked to postpone the collection of kist in deserving cases. |
| No. of houses damaged 62443 houses. | Monetary relief at the rate of Rs. 30/- per every hut damaged was granted in 57,134 cases involving an expenditure of Rs. 17,14,020/–. Loans for repairing or rebuilding pucca houses damaged, not exceeding Rs. 1,000/– in each case, have also been granted involving an expenditure of Rs. 13,95,100/- so far. Also 100 double unit hutments were constructed at Rajahmundry to accommodate those families whose houses were completely destroyed by the floods. |
| Damage to communications. | The Special Officer, District Board was granted an allotment of 3 lakhs for carrying out urgent repairs to the damaged District Board Roads. An amount of of Rs. 66,303/- has been spent upto 30-9-1953 and a further sum of Rs. 6,08,883/- is proposed to be spent on repairing damage to the roads maintained by the Highways Department. |

[27th February 1954

| | |
|---|---|
| Breaches. | 19 breaches occured at several places and all of them have been closed involving an expenditure of Rs. 13, 35,000/- Provision has also been made for a scheme of improvement to the Godavari flood bank. |
| Free distribution of clothes. | 43,966 sarees, 35,953 dhoties, 9,500 ready made garments, 1,430 towels, 23,014 old clothes have been distributed to the deserving poor affected by the floods. |
| Supply of seeds and manures. | 437 bags of paddy and 523 bags of millets, 2,527 tons of Ammonium Sulphate and 412.5 tons of superphosphate were supplied by the Agricultural Department. Interest free loans amounting to Rs. 8,06,960/- have also been granted. |
| Concession given to students and Educational Institutions | Full remission of School fees has been granted from August 1953 to October 1953 in cases where the annual income of the parent or the guardian is Rs. 1,500/- less. The Government also sanctioned as a special case an amount not exceeding Rs. 30,150 - towards grants in aid to three aided educational institutions in Rajahmundry town which were affected by floods. |
| Public Health. | On the whole there had been 11,618 attacks of cholera and 6,296 deaths in 714 villages. 10,25,000 inoculations were conducted both by voluntary agencies and Health Department staff. 229 barrels of milk powder received from the Indian Red Cross were distributed. 107 cases of Multi-vitamin tablets were distributed. |